


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు బుధవారం 22 నవంబర్ 2023 www.navatelangana.com



- 58 ఏండ్లు మనల్ని ఏడిపించింది కాంగ్రెస్సే
- బీజేపీకి ఓటేస్తే డ్రెయినేజీలో వేసినట్టే
- రాయేదో..రత్నమేదో గుర్తించాలి
- జగదీశ్‌రెడ్డిని గెలిపిస్తే ఉన్నత స్థానంలో చూస్తారు
- సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

ధరణి తీసేస్తే... మళ్లీ దళారుల రాజ్యం

నవతెలంగాణ-సూర్యాపేట

ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం రావడం ఖాయమని, 58 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజల్ని ఏడిపించిందని సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం సూర్యాపేటలో జరిగిన ప్రజా ఆశీర్వాదసభలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో గంగలో కలపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌తోనే తెలంగాణ ఆగమైందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు 3 గంటల ▸ మిగతా 7లో...



క్లైమాక్స్‌కు... రాజకీయ వివాదాలు



- భువనగిరిలో ముదురుతున్న నాయకుల కొనుగోలు వివాదాలు
- పార్టీ మారిన ఎంపీపీని అడ్డుకున్న ఎంపీటీసీలు సర్పంచులు
- రూ.5 లక్షలు ఇచ్చిందంటూ మాజీ కౌన్సిలర్‌పై ఫిర్యాదు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గంలో ఆయా రాజకీయ పార్టీల నాయకుల రాజీనామాలు, చేరికలు, నాయకుల కొనుగోళ్ల వివాదాలు ఓ క్లైమాక్స్‌కు చేరుకున్నట్టుగా తాజా పరిణామాలు అద్దంపడుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు నువ్వా నేనా అన్న చందంగా పోటీపడుతున్నాయి. బెంగళూరు బ్రదర్స్‌గా పిలవబడుతున్న పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ తరపున కుంభం అనిల్ కుమార్ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. రాష్ట్రంలోనే అత్యధిక డబ్బులు ఖర్చు చేస్తున్న నియోజకవర్గంగా భువనగిరి అంటూ ఆరోపణలూ ఉన్నాయి. రాత్రికి రాత్రే ద్వితీయ శ్రేణి నాయకులు ముల్లె మూటతో కండువలు వేసుకుంటూ ప్రత్యర్థి శిబిరంలో తేలుతున్నారు. ఇప్పటివరకు ఒక పార్టీ తరఫున ప్రచారం చేసి అరగంటలోనే ఇంకో శిబిరంలో తేలుతున్నారు. మేము అభివృద్ధి కోసమే పోతున్నామని ఇరువర్గాల్లో చేరుతున్న నాయకులు చెప్తున్నారు. భువనగిరి ఎంపీపీ నిర్మల సోమవారం అకస్మాత్తుగా కుంభం అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎంపీపీని అడ్డుకుంటూ మండల ఆఫీస్ కార్యాలయం ముందు ఎంపీటీసీలు సర్పంచులు పెద్ద ఎత్తున నిరసన చేశారు. వాగ్వివాదంతో పాటు ఒకరినొకరు మహిళలు చేతులు పట్టుకుంటూ తోసుకొనే కాడికి వచ్చింది. పోలీసులు బిత్తర పోయి చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంపీపీ అమ్ముడుపోయిందన్నారు. ఎంపీపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు ఆరోపణలు చేశారు. ఎంపీటీసీలు, సర్పంచులు అదే సమయంలో మంగళవారం భువనగిరి పట్టణం ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ పైళ్ల శేఖర్ రెడ్డి తనకు ఐదు లక్షల రూపాయలు ఆఫర్ ఇచ్చాడని పేర్కొంటూ డబ్బులను పోలీసులకు అందజేసి ఫిర్యాదు చేశారు. తాము పంపియ్యలేదని రాజకీయంగా ఎదుర్కోలేక ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు.

సమస్యాత్మకంగా భువనగిరి నియోజకవర్గం

భువనగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ▸ మిగతా 7లో...

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి



- ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే
- ఉదయం 8 గంటలకే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో రిపోర్ట్ చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి. కర్ణన్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణంలోనికేపీకే జూనియర్ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్ బుక్ లు ఇప్పటికే పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన జరగబోయే పోలింగ్‌కు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వివరించారు. పీఓ, ఏపీఓలు, పోలింగ్ సిబ్బంది, ఈనెల 29న ఉదయం 8 గంటల వరకు కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకొని రిపోర్ట్ చేయాలని ఆయన ▸ మిగతా 7లో...

ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించండి

- నకిరేకల్‌లో సీపీఐ(ఎం) పోటీలో లేదనడం హాస్యాస్పదం
- రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- కట్టంగూర్

పేద ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాడుతున్న రైతు నాయకుడు సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని అయిటిపాముల, బొల్లేపల్లి, కట్టంగూరు, దుగినేవెల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్నవెంకులను గెలిపించాలని నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు నకిరేకల్‌లో జరిగిన సభలో



ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి పోటీలో లేడనడం హాస్యాస్పదం అతని అవివేకనికి పరాకాష్ట ఇకనైనా ఇలాంటి మాటలు కళ్లబోల్లి కబుర్లు కేసీఆర్ మానుకోవాలని హెచ్చరించారు. ఎర్ర ▸ మిగతా 7లో...

మైనార్టీలకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ స్కీంలు అమలు
- జమ్మూకాశ్మీర్ పీసీసీ అధ్యక్షుడు వికార్ రసూల్‌వాని

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలతో పాటు ఇతర వర్గాలకు చేసిన వాగ్దానాలన్ని విస్మరించిందని జమ్మూ కాశ్మీర్ పీసీసీ అధ్యక్షుడు వికార్ రాసుల్ వాని ఆరోపించారు.బుధవారం నల్గొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లసమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో మోదీ..రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నాయని తెలిపారు.దీంతో పార్లమెంట్‌లో కేంద్రం ఏబిల్లు ప్రవేశపెట్టినా బీఆర్ఎస్ మద్దతిస్తుందన్నారు.మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు.ఫీజురీయింబర్స్ విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో 57 మైనార్టీ ఇంజనీరింగ్ కళాశాలలు, పారా మెడికల్ కళాశాలలతో పాటు ఇంకా ఎన్నో కళాశాలలో మూతపడ్డాయన్నారు.దీంతో విద్యా వ్యవస్థ కుంటపడుతుందని తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ఇంతవరకు ఎలాంటి పోస్టులు భర్తీ చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈసమావేశంలో డాక్టర్ ఏఏ ఖాన్, మహబూబ్ అలీ, కౌన్సిలర్లు ఇంతియాజ్, అమీర్, వసహత్ అలీ బాబా, ఖలీల్, ఖాయంబేగ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ఎంఏ అజీజ్, ఇంతియాజ్‌అలీ, షేక్ మోయిన్, షఫీ నవాజ్‌ఖాన్, షరీఫ్, మోయిజ్,మహమ్మద్ జమాల్, మహమ్ మోయిన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహనా ర్యాలీ,ప్రతిజ్ఞ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఓటు వేయడం ఎంత ముఖ్యమో.. దాన్ని సరైన విధంగా వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ అన్నారు.స్వీప్ కార్యక్రమం లో బాగంగా మంగళవారం జిల్లా యంత్రాంగం, జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నల్లగొండలో ఎథికల్ ఓటింగ్‌పై ఓటరు అవగాహనా ర్యాలీ, ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.



నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నిత్య జాతీయ గీతాలాపనలో పాల్గొన్న కలెక్టర జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవటు కళాశాలల విద్యార్దులు, సామాజిక సేవావిభాగం తరపున యువత నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి అధ్యక్షతన క్లాక్ టవర్ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలోకలెక్టర్ మాట్లాడుతూ. ఓటు హక్కుపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు జనగణమన ఉత్సవ సమితి వారి సహకారంతో పట్టణంలోని 12కేంద్రాలలో ఏకకాలంలో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పీడీ కాళిందిని ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జనగణమన ఉత్సవసమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కర్నాటి విజయ్‌కుమార్, కొలనుపాక రవికుమార్, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు,డీపీఆర్ఓ శ్రీనివాస్,జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి, కేంద్ర సమాచార, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారుల పాల్గొన్నారు.

క్రైస్తవులంతా బీఆర్ఎస్‌కే మద్దతు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవ సమాజాన్ని ఎంతగానో అభివృద్ధి పథకంలో నడిపిస్తుందని అందుకే క్రైస్తవులంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ డి.రాజేశ్వరరావు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు తీగల జాన్స్ శాస్త్రి తెలిపారు. మంగళవారం నల్గొండ పట్టణంలో మిర్యాలగూడ రోడ్ లో ఉన్న బిలీవర్స్ చర్చిలో నల్గొండ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్, క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ, ఆధ్వర్యంలో నిర్వహించిన పాస్టర్ల సదస్సులో వారు కంచర్లభూపాల్‌రెడ్డితో మాట్లాడారు.



మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్, క్రైస్తవ భవన్ నిర్మించి ఇస్తానని కంచర్ల హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో పాస్టర్ ఐజక్ రామ్, కన్నడ డేవిడ్, విజయ్, ప్రసాద్‌కుమార్, లాజరస్, జాన్‌బాబు,రాజ్ కుమార్, కట్ట మోజేష్, జయ చందు, అనిల్ కుమార్, జక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-డిండి

డిండి మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు,రెహమంతపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాధవరం దేవేందర్‌రావు, బిల్యానాయక్, వడ్త్య రమేష్‌నాయక్, తూం నాగార్జునరెడ్డి, తూం వెంకటేశ్వర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పొనగంటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన సీపీఐ(ఎం) మాజీ కౌన్సిలర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ముత్తిరెడ్డి కుంటకు చెందిన మాజీ కౌన్సిలర్ చెనగని యాదగిరి మంగళవారం తిరిగి సొంత గూటికి చేరారు.రెండు రోజులు కింద కాంగ్రెస్‌లో చేరిన ఆయన తిరిగి మంగళవారం సీపీఐ(ఎం) మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీపీఐ(ఎం)లో చేరారు.ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సీపీఐ(ఎం) నుండి కాంగ్రెస్‌లో చేరడాన్ని తాను పెద్దతప్పుగా భావించానన్నారు.అందులో కండువా వేయడమే తప్ప వ్యక్తులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తిరిగి సొంత పార్టీలోకి చేరడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు వన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్‌రెడ్డి, భావండ్ల పాండు, పరుశరాములు, గుంటోజు వీరాచారి,హరిబాబు, జానీ తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్‌రెడ్డి గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది



- కూసుకుంట్లను ఓడించడమే మా లక్ష్యం
- కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రభుత్వంపై యుద్ధం చేసిన కాంగ్రెస్ మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు ఈసారి చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని చల్మెడ గ్రామంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అధికారులను కూసుకుంట్ల గుప్పిట్లో పెట్టుకొని ప్రతి సమస్యలో తలదూర్చి అరాచకంగా వ్యవహరించిన కూసుకుంట్లకు చరమగీతం పాడేందుకు తొమ్మిది రోజులే ఉందన్నారు.మునుగోడు నియోజకవర్గంలో సొంత పార్టీ నాయకులను రాజకీయంగా దెబ్బతీసే విధంగా వ్యవహరించిన కూసుకుంట్లను ఓడించడమే మా ఏకైక లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పగిళ్ల శ్రీరాములు, కొంక శంకర్, బాతరాజు సత్తయ్య, ఉప్పరబోయిన నర్సింహ, గాదెపాక ప్రభాకర్, కొంక చంద్రయ్య పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను ఆదరించి గెలిపించండి

- వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా.. విద్య ఎరువులపై సబ్సిడీ రావాలన్న వైద్యం మెరుగు పడాలన్నా..రైతులకు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ రావాలన్నా చట్టసభలో కమ్యూనిస్టులు చాలా అవసరం అని వైస్‌ఎంపీపీ కల్లూరి యాదగిరి పేర్కొన్నారు.మండల పరిధిలోని శేరుబాయిగూడెంలో పార్టీ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేండ్లకాలంలో కమ్యూనిస్టులు చట్టసభల్లో లేకుంటే ప్రజాసమస్యలపై చర్చ జరగలేదన్నారు.

నూతన శాఖ కార్యవర్గం ఎన్నిక

సీపీఐ(ఎం) గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు..కార్యదర్శిగా అలుగుబెల్లి లింగారెడ్డి, సహాయ కార్యదర్శిగా బొల్లెద్దు సైదులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, పులిపెల్లి రాఘవరెడ్డి, పులిపెల్లి వెంకట్‌రెడ్డి, వెలలిదండ వెంకట్ రెడ్డి,నంద్యాల అంజిరెడ్డి, బత్తుల వెంకట్‌రెడ్డి,పులిపెల్లిచలపతిరెడ్డి, వీరనేని శంకర్‌రావు, వీరనేని సింహారావు,పులిపల్లి ఆదిరెడ్డి, అలుగుబెల్లి సత్తిరెడ్డి, దండు శంకర్, శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం ఇందుర్తి,మేటిచందాపూరం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరమల్ల రమేష్‌గౌడ్ మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఊరుపక్క సరిత నగేష్,గ్రామశాఖ అశోక్‌గౌడ్,అయితగోని రఘు,లపంగిభిక్షం,మౌలాలి, దొడ్డిశ్రీను,హజ్జు,అక్రమ్,గుల్లి,నర్సింహ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
సూర్యాపేట
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి

పదేండ్ల కాలంలో తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశా. మరో మారు ఆశీర్వదించి గెలిపించండి. అభివృద్ధిని కొనసాగిద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని నెల్లిబండతండా, ఈదులపర్రేతండా, మండలంలోని తాటిపాముల గ్రామంలో పర్యటించారు. ఆయా గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళల కోలాటాలు, డప్పు చప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. తండాలను గ్రామపంచాయితీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నీళ్ల లేక బీటలు వారిన నేలలకు మూడు పంటలకు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించి సస్యశ్యామలం చేశారన్నారు. అదేవిధంగా దళితులు ఆర్థికంగా ఎదగాలని ఆలోచనతో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం ఏర్పాటు చేస్తే, ఆ పథకాన్ని తిరుమలగిరి మండలానికి తీసుకొచ్చి ఈ ప్రాంతం వారికి దళిత బంధును అందించానన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పిఏసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కల్లట్లపల్లి శోభన్, తాటిపాముల గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు గ్రామ



శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు నాని, బాబు, అడ్డబొట్టు చారి, ఆనగందుల మల్లేష్, కందుకూరి పవన్ పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధి గాదరి కిశోర్‌తోనే సాధ్యం

● గాదరి సతీమణి గాదరి కమల

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి గాదరికిశోర్‌కుమార్‌తోనే సాధ్యమవుతుందని గాదరి సతీమణి కమల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింట ప్రచారంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను, అమలు చేసే సంక్షేమపథకాలను ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. నియోజకవర్గం లో గత పాలకులకాలంలో నిత్యం హత్యలు, అత్యాచారాలతో రక్తపాతంగా ఉన్న నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కిశోర్‌కుమార్‌కే దక్కింద న్నారు. మూడవసారి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్, ఎర్రపహాడ్ ఎంపీటీసీ గాడిదల రజిత లింగరాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి సతీమణి చూడి దివ్య పాల్గొన్నారు.



బిడ్డగా ఆశీర్వదించండి.. సేవకుడిగా పనిచేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్



మీ బిడ్డకు ఆశీర్వదించండి సేవకుడిగా నియోజకవర్గ ప్రజలకు పనులు చేస్తా అని శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం గుడుగుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజలకు చెప్పిన హామీలు మొత్తం నెరవేర్చామని అన్నారు. కారు గుర్తుకు వేసిన ఓటు కోదాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చింది అని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవదని అన్నారు. రాష్ట్రం లో ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేది సిఎం కేసీఆర్ లక్ష్యం అనీ, కోదాడ నియోజకవర్గం లొ కూడా ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేదే నా శపథం అన్నారు. గత మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో నే మహిళా సంఘాల అభివృద్ధి జరిగిందన్న అన్నారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. అనంతరం కుల పెద్దలందరూ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వడ్డెర కులానికి చెందినవారు టిడిపి నాయకులు చింతల కొండల్, చల్లా వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మెడలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వడ్డెర సంఘం అధ్యక్షులు బత్తుల ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరావు, పట్టణ మైనార్టీ నాయకులు నయీమ్, కౌన్సిలర్ లు ఒంటి పులి రమా శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, కుల సంఘ పెద్దలు చింతల లింగయ్య, పల్లపు పుల్లయ్య, అలకుంట్ల నరసింహ, రాపాణి, శ్రీను, వేముల వెంకన్న, తురక పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న పెంచికల్‌దిన్న గ్రామస్తులు మల్లులక్ష్మీ ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, గ్రామ కార్యదర్శి అల్వాల శ్రీధర్, మర్రి నాగేశ్వరావు, బొప్పన రాణమ్మ, పాలకురు రాములమ్మ, కర్నాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీలో బీఆర్ఎస్ విఫలం

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని నల్గొండ పార్లమెంటు సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు పిన్నని సందీప్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగుల పాలిట బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణంగా ఉందన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యో గాలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు కోతి సంపత్ రెడ్డి, ముడెం గోపిరెడ్డి, ఎడ్ల విజయ్, భాస్కర్, ముక్కంటి, కడియాల రామకృష్ణ



తదితరులు పాల్గొన్నారు.

కోదాడకు రానున్న కేటీఆర్

నవతెలంగాణ కోదాడరూరల్

నేడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న రోడ్డు షో పాల్గొంటారని ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీలోని అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు ,అందరూ పాల్గొని రోడ్డుషోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ , నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ , మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వార్డు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

దళిత ఆత్మబంధువు కేసీఆర్

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

వందల ఏండ్లుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అణిచివేయబడ్డ దళితుల వెనకబాటుతనాన్ని తొలగించాలని ఎంతో మేధోమధనంతో ఆలోచించి దళితుల ఆర్థిక స్వాలంబనకు దళితబంధు పథకం ప్రవేశపెట్టిన దళితుల ఆత్మబంధువు కేసీఆర్ అని సీనియర్ న్యాయవాది దళిత నాయకులు తల్లమల్ల హసేన్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్లజగదీశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని ఏపూరు, తుమ్మలపెన్‌పహాడ్, కోటపహాడ్ గ్రామాలలో, గ్రామాలలోని దళిత వాడలలో దళిత న్యాయవాదులు, దళిత నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హసేన్, బీఆర్ఎస్ న్యాయవిభాగం నాయకులు జిలకర చంద్రమౌళి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా దళితుల అభివృద్ధి సంక్షేమం గురించి దళితులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని దళిత బంధు పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.10 లక్షలిస్తున్నారని తెలిపారు. ఈ పథకం మహాద్భుతమైనదన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో , అనుములపూరి సైదులు, చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీనివాస్, దళిత నాయకులు గోలి సాంబయ్య, దాసరి దేవయ్య, గాజుల నర్సయ్య, ఏపూర్ సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, వార్డుసభ్యులు పోకల మధుసూదన్, జ్యోతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బషీర్, రాములు, కొమరయ్య, నాగయ్య, పాల్గొన్నారు.



గాదరిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కొమ్మాల గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్‌మాత్రమేనని, అభివృద్ధిని కోరుకోవాలనుకునే వారంతా గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదారి వెంకటమ్మ వెంకటయ్య, ఎంపీటీసీ బిక్కు నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు కుక్కడపు సైదులు పాల్గొన్నారు.



కారు గుర్తుకే ఓటు వేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గాదరికిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మండల నాయకులు, మార్కెట్ డైరెక్టర్ యాకూబ్ నాయక్ కోరారు. మంగళవారం మండలం లోని కొక్యానాయక్ తండాలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 60ఏండ్లలో జరగని అభివృద్ధి గాదరికిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో 9ఏండ్లలోనే జరిగిందన్నారు. గాదరి చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమపథకాలను ఓటర్లకు తెలియజేస్తూ గాదరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు తాగునీళ్ల కోసం పడిన కష్టాలను గుర్తు తెచ్చుకోవాలని, ఎవరికి ఓటు వేయాలని నిర్ణయం మీ చేతుల్లోనే ఉందన్నారు. అనంతరం తండాకు చెందిన కొంతమంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బొడ్డ సుజాత సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోతు రాజేందర్, మాజీ అధ్యక్షుడు దేవా, సురేందర్, దల్సు, మాజీ సర్పంచ్ యాకయ్య, పార్టీలో చేరిన వారు స్వామి, నవీన్, రాజు, రమేష్, భోజ్యా, శీను, రాజేందర్ పాల్గొన్నారు.

సాగర్‌లో జరిగిన అభివృద్ధి అంతా జానారెడ్డి చేసిందే

- కాంగ్రెస్ సాగర్ అభ్యర్థి జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కంటికి కనిపిస్తున్న అభివృద్ధి అంతా మాజీ మంత్రి జానారెడ్డి హయాంలోనే జరిగిందే తప్ప బీఆర్ఎస్ పాలనలో ఏమీ జరగలేదని కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలోని నందికొండవారిగూడెం,లక్ష్మీపురం, ఊటుకూరు, మారేపల్లి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.పదేండ్లలో కేసీఆర్ ఇచ్చిన ఏఒక్క హామీ నెరవేర్చలేదన్నారు.ప్రజలను నమ్మించి మోసం చేసి మళ్ళీ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని వస్తుండని విమర్శలు చేశారు.నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్దే తప్ప బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు.అనంతరం కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు.పేదల ప్రభుత్వం రావాలంటే దొరల రాజ్యం కూలాలన్నారు. చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, ఎంపీటీసీ సూరుగూరు చంద్రశేఖర్, మాజీ వైస్‌ఎంపీపీ మీరెడ్డి వెంకట్‌రెడ్డి,మహిళలు, యువకులు, పాల్గొన్నారు.



కమ్యూనిస్టుల ద్వారానే అభివృద్ధి సాధ్యం

- వడ్ల బస్తాలు మోస్తూ వినూత్న రీతిలో ప్రచారం
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు, రెడ్లకుంట్ల, నల్లబండగూడెం, రామాపురం క్రాస్ రోడ్, చిమిర్యాల, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నఅన్నిటికి పేదల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు. దానికి ప్రధాన కారణం ప్రజలు కమ్యూనిస్టు పార్టీలు ఎన్నుకోకపోవడం మూలంగా పేదల బ్రతుకులు మారట్లేదు అన్నారు. పేదల బతుకులు మారాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థి అయిన తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో బూర్జువ, భూస్వామ్య పార్టీలను ఓడించాలని కోరారు. సిపిఎం పార్టీకి ఓటేసి గెలిపిస్తే శాసనసభలో ప్రజల గొంతును వినిపిస్తారని అన్నారు, చట్ట సభలలో కమ్యూనిస్టుల వాయిస్ లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. వినూత్న రీతిలో వడ్ల బస్తాలు మోస్తూ కూలీల మారి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగడుపుల ముత్యాలు, మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు, ఆరే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం విస్తరణకు కృషి చేస్తాం

- సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తనను గెలిపిస్తే పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టం విస్తరణకు కృషి చేస్తానని సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 11,25 వార్డులలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓట్లు వేయమని కోరారు.ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జీవనోపాధి కోసం పట్టణాలకు వేలాది మంది వలసలొచ్చి ఇళ్లు లేక 25 ఏండ్లుగా ఇబ్బందులు పడుతుంటే కనీసం ఇళ్లస్థలాలు కూడా ఇవ్వలేకపోయారన్నారు.నంద్యాల నర్సింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నల్గొండ నియోజకవర్గంలో వేలాదిమందికి ఇంటి స్థలం, ఇళ్లు నిర్మించి ఇచ్చారన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ డబ్బులు, మద్యం పంచి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి రాజకీయాలను వ్యాపారంగా మారుస్తున్నారని విమర్శించారు.అత్యంత విలువైన ఓటును అంగట్లో సరుకు లాగా అమ్మడం, కొనడం చేస్తున్నారని తెలిపారు.సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ 2013లో నల్గొండ మున్సిపాలిటీలో ఏడు గ్రామపంచాయతీలు విలీనమైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారని విమర్శించారు.ఎస్సెల్బీసీ కాల్వ రావడానికి సీపీఐ(ఎం) ఎంతో పోరాటం చేసిందని గుర్తు చేశారు.ఆనాటి పోరాటాల ఫలితమే నేడు ఇంటింటికి మంచినీరు, సాగునీరు



అందుతుందన్నారు.మహిళలు, మైనారిటీలు, రైతులు, కార్మికులు, ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతున్న సుధాకర్‌రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్‌హాశం, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, భూతం అరుణ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, దండెంపల్లి మారయ్య, యాదయ్య, పొదిలి వెంకన్న, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నర్సింహ, మారగోని నగేష్, చింతల శోభన్, రామకృష్ణారెడ్డి శివమ్మ, కట్ట అంజయ్య, పల్లె నగేష్, శేఖర్, పనస జానమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, దండు శంకర్, గౌరీదేవి, మధుసుదన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని అసెంబ్లీకి పంపించండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజాసమస్యలపై ప్రశ్నించే గొంతుక,సీపీఐ(ఎం) నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జచిన్నవెంకులును గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు.మంగళవారం ఆమె పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వీటీకాలనీలో వెంకులును గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అవకాశవాద పార్టీలు డబ్బు సంచులతో ఓట్లు కొనుగోలు చేసేందుకు వస్తున్నాయ న్నారు. పార్టీలను పాతరేసి సీపీఐ(ఎం) అభ్యర్థికి అండగా ఉండాలన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే లేని అసెంబ్లీ పూజారి లేని దేవాలయం లాంటిదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం అభ్యర్థులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ , బిజెపి పార్టీలు అభ్యర్థులు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటెపాకవెంకటేశ్వర్లు, నాయకులు, చెన్నబోయిన నాగమణి, వంటెపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





అభివృద్ధి కొనసాగాలంటే గెలిపించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

తెలంగాణ-హుజూర్‌నగర్

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో చేపట్టానని, మళ్లీ అభివృద్ధి కొనసాగాలంటే ఈ సారి కూడా బీఆర్ఎస్‌కు ఓటేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో మఠంపల్లి మండలం బక్కమంతరావు గూడెం గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు గురువయ్య మాజీ ఉపసర్పంచ్ లక్ష్మమ్మ అమరవారపు వెంకటయ్య, బిక్షం, పస్య అంజన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఆంజనేయులు సైదులు పాల్గొన్నారు. అలాగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు సుతారి శ్రీనివాస్ శిల్ప శ్రీనివాస్ సర్పంచ్ అద్దంకి సైదులు అద్దంకి వెంకటేశ్వర్లు మోగరాల నరసయ్య అద్దంకి శ్రీనివాస్ రాయించి వెంకటేశ్వర్ వెళ్ళుట్ల రవి సైదులు కేతవరపు కృష్ణ శ్రీనివాస్ సోమ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఉద్యోగాలు ఇవ్వలేదు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఉద్యోగాలు ఇవ్వలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు.మండలపరిధిలోని చెర్వుగట్టు. ఎల్లారెడ్డిగూడెం, గుమ్మళ్ళ బావి, గ్రామంలో కోమటిరెడ్డి అనిల్ రెడ్డి తో కలిసి మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ఆశీర్వాదం తీసుకోవడానికి మీ గ్రామాలకు వచ్చానని పేర్కొన్నారు.సోనియాగాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి లబ్దిదారునికి అందిస్తామన్నారు.మెదటి నుండి పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని కాపాడుకుంటామన్నారు.చెర్వుగట్టు గుట్ట పైన డబుల్ రోడ్డును కూడా వేసుకుందామన్నారు.నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తప్పకుండా మీ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఎల్లారెడ్డిగూడెంలో గ్రామ కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య, ఎల్లారెడ్డిగూడెం గ్రామ ఉపసర్పంచ్‌వడ్డే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొలిశెట్టి యాదగిరిరావు కోరారు.పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.కష్టజీవులకు అండగా ఉంటూ కార్మికులకు చేయూతనిస్తూ అన్ని రంగాల వారిని ఆదరిస్తూ, నిరంతరం శ్రమజీవులు పక్షాన పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమాజశ్రేయస్సే తమ శ్రేయస్సుగా భావించే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేశ్, నీలారామ్మూర్తి, కుంకు తిరుపతయ్య, అనెగంటి మీనయ్య, ఎడ్లసైదులు, కృష్ణవేణి, పాతూరు శ్రీనివాసరావు, గుర్రంఏసు, తాడోజు శ్రీనివాస్, కుంకుఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కుంభంకు అడుగడుగునా ఘనస్వాగతం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని 2వ వార్డు శృతినగర్, 5వ వార్డు రైల్వే స్టేషన్, 6వ, 7వ వార్డు హనుమాన్ వాడలల్లో ఈరోజు భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. మంగళవారం ఆయన ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, ఆరు గ్యారంటీల పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి భువనగిరితో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నియోజకవర్గ మాజీ ఇంచార్జీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు యేశాల అశోక్, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే.. పోచంపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌ను వీడి అనిల్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీపీలు బడుగు దానయ్య, కొమిరెల్లి నర్సింహా రెడ్డి, దేశ్ ముఖ్ మాజీ సర్పంచ్ ముత్యాల బాల రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సిద్దగోని రంగయ్య గౌడ్, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, టీపీసీసీ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కొండమడుగు నర్సింహను గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

ప్రజాసమస్యలపై గళమెత్తే సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ తాతానగర్, ప్రగతి నగర్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాపాలన గాలికి వదిలేసి అవకాశవాద రాజకీయాలను నడిపిందని వారన్నారు. గ్రూప్ వన్ పేపర్ లీకేజ్ పై కనీసం నోరు విప్పకుండా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేసిందని అన్నారు. ప్రశ్నించే గొంతుకలు లేకుండా వారిని నొక్కుతూ పాలనను కొనసాగించిందని వారన్నారు. పేద ప్రజల కోసం పేదల కష్టాల కోసం మాట్లాడేది ప్రశ్నించేది ఒక ఎర్రజెండా తప్ప వేరే వారు కాదని వారన్నారు. కావున బోనగిరి నియోజకవర్గ ప్రజలంతా ప్రశ్నించే సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ కు



ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బొమ్మలరామారం కార్యదర్శి ర్యకల శ్రీశైలం, భువనగిరి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వనం రాజు పట్టణ కమిటీ సభ్యులు కల్లూరు నాగమణి, మాటూరి కవిత, బోడ భాగ్య, లావణ్య, మాధవి, మాటూరు సుశాంత్లు పాల్గొన్నారు.

మార్పుకోసమే కాంగ్రెస్‌లో చేరికలు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అభివృద్ధి శరవేగంగా జరగాలని, రాష్ట్రంలో పాలకుల మార్పు కోరుతూనే పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ రమేష్,కో అప్షన్ సభ్యుడు, గాదె రాజీ రెడ్డి, కొలనుపాక గ్రామ యువకులు, బెడ్ బుడిగా జంగల కాలనీలోని పలు కుటుంబాలు, కాలనీ పెద్దలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కె. వెంకటేశ్వరరాజు, నాయకులు జగతయ్య యాదవ్, గాదె. సోమిరెడ్డి, మామిడాల సోములు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం మూట కొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు కందాడి స్వప్నతో పాటు సుమారు వందమంది బీఆర్ఎస్‌లో చేరారు. రాజపేట మండలం కుర్రారం గౌడ సంఘం నాయకులు 100 మంది, నరసాపురం నుండి 100మంది, బొమ్మల రామారం మండలం మల్యాల గ్రామం నుండి 100 మంది బిఆర్ఎస్ లో చేరారు. వారందరికీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వాళ్ళలో బీజేపీ నాయకులు చిట్టి గల్ల మహేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, దంతూరి మత్స్యగిరి గౌడ్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మూటకొండూర్ అధ్యక్షులు బొట్ల యాదయ్య, సర్పంచ్ ఆడేపు విజయ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి సాధ్యం



- బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-మాడుగులపల్లి

బీఆర్ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. మండలపరిధిలోని కుక్కడం,గండ్రవానిగూడెం, ఇసుకబాయిగూడెం, తోపుచర్ల, సీత్యాతండా, భీమనపల్లి, కలవెలపాలెం గ్రామాలలో ఆయన ప్రచారసభల్లో మాట్లాడారు. రాష్ట్రంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు, ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెలను, పట్టణాలను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశంలో ముందంజలో ఉంచిందన్నారు. ఆ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, గ్రామాలలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, నిమ్మల నవీన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వేములపల్లి జేర్రిపోతుల రాములుగౌడ్, ఎంపీపీ శ్రీవిద్య రాజు,జిల్లా కో ఆప్షన్‌సభ్యులు మోషన్‌అలీ, మండలఅధ్యక్షుడు పాలుట్ల బాబయ్య,ఎంపీటీసీ కత్తుల కనకారెడ్డి,సర్పంచులు అలుగుబెల్లి గోవింద రెడ్డి,నిమ్మల గోవిందమ్మ, సుధాకర్, సైదులు, ఉపసర్పంచ్ రాయరపు వెంకన్న, మాజీ ఎంపీటీసీ పుట్ట పద్మ, శర్మ పాల్గొన్నారు.

లాల్ నీల్ ఐక్యతతో రంగన్నను గెలిపించుకుంటాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



లాల్ నీల్ ఐక్యతతో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని గెలిపించుకుంటామని బహుజన సమాజ్ పార్టీ నాయకులు పుట్టల దినేష్, క్రాంతికుమార్, రమేష్ లు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డితో కలిసి ఐక్యత చాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న తమ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు గుర్తు బ్యాలెట్ పేపర్లో లేకపోవడం వల్ల పేద ప్రజల కోసం పోరాడే వారికి మద్దతు ఇవ్వాలని నియోజకవర్గ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏకీభవంగా తీర్మానించిందన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గొంతు ఎత్తేందుకు నాయకుడు ఉండాలని ఉద్దేశంతోనే రంగన్నకు మద్దతిస్తున్నామని తెలిపారు.40 ఏండ్లుగా రాజకీయాల్లో ఉంటూ పేద ప్రజల అభివృద్ధి కోసం రంగన్న పోరాటాలు చేస్తున్నారని చెప్పారు.ఆయన గెలుపు కోసం సాయ శక్తులకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు ఇంద్రపల్లి సైదులు, బైరంసైదులు, ప్రమోద్, కత్రా సైదులు, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

గత పాలకులది దళితులపై చిన్నచూపు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



గత పాలకులు దళితులపై చిన్న చూపే చూశారని, దళితుల సమస్యలు తెలుసుకొని వారిని ఆత్మను చేర్చుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భువనగిరి పట్టణం ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన దళిత ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చ్చేసుకున్నాకే ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను అక్కున చేర్చుకొని ఎన్నో పథకాలను పెట్టి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నాడని తెలిపారు. దళితబంధు అనే ఒక గొప్ప పథకానికి నాంది పలికి దళిత కుటుంబాల బాగుకోసం 10 లక్షల రూపాయలు అందిస్తున్న గొప్ప నాయకుడు మన కేసీఆర్ సార్ అని అన్నారు. ఎన్నికల సమయం వల్ల కోడ్ వర్తిస్తున్నందున ఎవ్వరికీ ఇవ్వలేదని ఎన్నికల తరువాత అర్హులైన ప్రతీ ఒక్క దళితునికి దళిత బంధు అందించే బాధ్యత తన పై ఉందన్నారు. ప్రతి పక్షాల మాయమాటలు విని ఆగం కావొద్దని కారు గుర్తుపై ఓటు వేసి మళ్ళీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసుకొని ఇంకా ముందుకెళదాం అని అన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు, వంగపల్లి శ్రీనివాస్ ,నాగారపు అంజయ్య, జడల అమరేందర్ గౌడ్, జనగాం పాండు పాల్గొన్నారు.

సాగునీటితో ప్రజల కాళ్లు కడుగుతా

- ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



తనకు మరోసారి అవకాశం ఇస్తే సాగునీరు ఇచ్చి మునుగోడు నియోజకవర్గం ప్రజల కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని జనగాం, కొత్తగూడెం, వావిళ్ళ పల్లి, చిల్లాపురం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న ఈ ప్రాంత ప్రజలకు కృష్ణ తాగునీటినందించి విముక్తి కల్పించిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి 2018లో ప్రజలను మోసంగించి గెలిచారన్నారు. ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవిని రూ.18 వేల కోట్లకు అమ్ముకున్నారన్నారు.అట్లాంటి మోసగాడిని మరోసారి నమ్మొద్దన్నారు.మరోసారి మోసపోతే గోసపడతారన్నారు.తనను గెలిపిస్తే మిగిలిపోయిన అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తి చేస రుణం తీర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి, జడ్పిటిసి సభ్యురాలు వీరమల్ల భానుమతి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



'సీపీఐ(ఎం) భ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించండి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

అనునిత్యం పేద ప్రజల సమస్యల కోసం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు.చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై మాట్లాడే ప్రజా గొంతుక దోనూరి నర్సిరెడ్డి అన్నారు. మునుగోడు కమ్యూనిస్టుల అడ్డా అని నిరూపించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి సిపిఎం పార్టీ అభ్యర్థి నర్సిరెడ్డి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర్క సంజీవరెడ్డి, అంతటి అశోక్,బోయ యాదయ్య,చీర్క అలివేలు, బోయ బాలనరసింహ,రొడ్డ యాదమ్మ,బోయ మధు, బర్రె రాజు పెరియార్,సిద్ధగోని శ్రీకాంత్, భగత్ సింగ్, శివకుమార్, లింగయ్య, శ్రీకాంత్, సాయికిరణ్, చింటు,వెంకటేష్ పాల్గొన్నారు.

ఓట్లు అడిగే నైతిక హక్కు మాకే ఉంది

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

40 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల పక్షాన ఎత్తిన ఎర్రజెండా దించకుండా పోరాడుతున్న తమకే ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని చెమిరాల, శేరిగూడెం, కంకణాలగూడెం, సర్వేలు, లింగ వారి గూడెం, మల్లారెడ్డిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడారు. మునుగోడు నుంచి పోటీ చేస్తున్న బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఈ ప్రాంత ప్రజలను ఓట్ల అడిగే హక్కు లేదన్నారు. వారు ప్రజల పక్షాన ఏనాడు పోరాటం చేయలేదన్నారు. తాను 40 ఏళ్లుగా ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేశానన్నారు.తనను గెలిపిస్తే శాసనసభలో పేద ప్రజల పక్షాన ప్రభుత్వాలను నిలదీస్తానన్నారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ(ఎం) జిల్లా సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి,నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి, దోడ యాదిరెడ్డి,ఎండి పాషా, బూర్గు కృష్ణారెడ్డి, అపారి రామేశ్వరి, అవ్వారి గోవర్ధన్, తుమ్మల నర్సిరెడ్డి,పిట్ట రాములు,మల్లె పెల్లి లలిత, చాడ నరసింహ, చింతకాయల నరసింహ, ఐతరాజు గాలయ్య, బొమ్మగాని శంకర, దొంతగాని అమరేందర్, గాజుల అంజయ్య, బొడ్డుపల్లి లాలయ్య తదితరులు ఉన్నారు.

ఏచూరి రోడ్‌షోను విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఈనెల 26వ తేదీన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఛలో భువనగిరి, సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరుకానున్న రోడ్‌షో ను విజయవంతం చేయాలని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో ఆ పార్టీ పట్టణ, మండల కమిటీల సమావేశము మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 26 తేదిన భువనగిరి పట్టణంలో ఉమ్మడి జిల్లాలోని భువనగిరి, నకరేకల్, మునుగోడు నియోజకవర్గాలలో సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎన్నికల సభకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నందున, జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు లౌకికవాద శక్తులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. 26న సభ సందర్భంగా, భువనగిరిలోని రైల్వే స్టేషన్ నుండి, సిపిఎం పార్టీ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ



నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇగ్బాల్, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, మోరిగాడి రమేష్, మోరిగాడి చంద్రశేఖర్, నల్లమాస తులసయ్య, జూకంటి పౌలు, గనగాని మల్లేశం, చేన్న రాజేష్, సంఘీ రాజు, భువనగిరి గణేష్, పిక్క గణేష్, హనుమంతు పాల్గొన్నారు.

6 గ్యారంటీలతో ప్రజలకు సంక్షేమం

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

రైతులకు రైతుబంధు ఇవ్వడంతో పాటు కౌలు రైతులకు కూడా రైతుబంధు అమలు చేస్తూ కూలీలకు సైతం నెలకు వెయ్యి రూపాయల చొప్పున సంవత్సరానికి రూ12వేలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందజేయనుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం తెలిపారు. సోమవారం మండలంలోని బాచుప్పల, సూరారం, బి తుర్కపల్లి, కుంకుడు పాముల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వేముల వీరేషానికి ఘనంగా స్వాగతం పలికారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను వేముల వీరేశం ఈ సందర్భంగా అభ్యర్థించారు. చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మేనిఫెస్టో అమలు కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు లోడంగి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకట రాజారెడ్డి, పున్న రమేష్, మందడి ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎండి జమీరుద్దీన్, చల్ల వెంకట్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు, సైదులు, మహమ్మద్ రెహాన్, జెల్లా వెంకటేష్, ఎండి అక్రమ్, తదితరులున్నారు.



సీపీఐ(ఎం)ను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం)ను ఆత్మకూరు(ఎం) మండలంలో బలోపేతం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో గుండెబోయిన స్వామి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలను కొనసాగిస్తూ, ప్రజా శ్రేయసే పార్టీ ధ్యేయంగా పార్టీ ఉద్యమాలను కొనసాగిస్తుందని ఆయన అన్నారు. ఆయన సమక్షంలోగ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సంఘపాక అరుణ, స్వామి, బీఆర్ఎస్ యువజన నాయకులు కొమ్ము సంపత్‌లు సీపీఐ(ఎం)లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మాజీ సర్పంచు వంటిపెంటి గోపాల్ రెడ్డి, మండల నాయకులు నాయిని రాంరెడ్డి, ఎస్ కే హమీద్, గోపాల్, ఎల్లయ్య పాల్గొన్నారు.



తైక్వాండోలో గ్రీన్‌గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చౌటుప్పల్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయిలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ విద్యార్థులు పాల్గొని సిల్వర్ మెడల్స్ సాధించారు. అండర్ 14 విభాగంలో 6వ తరగతి విద్యార్థులు యు.త్రివేణి, ఎం.జశ్వంత్‌సాయి, 7వ తరగతి విద్యార్థి ఎం.రుషిత ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్స్ సాధించారు. మంగళవారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



అసంతృప్తితోనే కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-పోచంపల్లి

అధికార బీఆర్ఎస్‌పై అసంతృప్తితోనే కాంగ్రెస్ పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పోచంపల్లి మాజీ ఎంపీపీ బడుగు దానయ్య కొమురెల్లి నరసింహారెడ్డి ముత్యాల బాల్రెడ్డి మండలంలో ఇంద్రియాల గ్రామ సర్పంచ్ దొడ్డి అలివేల భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితులు లేవని వారంతా మార్పు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం లా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడక వెంకటేశం సామ మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సామ మోహన్ రెడ్డి, తడాకా వెంకటేశం, భారత లవ కుమార్, జగన్ రెడ్డి రాఘవరెడ్డి బండారు ప్రకాష్ రెడ్డి, గునిగంటి రమేష్ వెంకటేశం కుమార్ కౌన్సిలర్లు మోతె రజిత రాజు బోగా భానుమతి విష్ణు పాల్గొన్నారు.



మూసీ కాలుష్య విముక్తికి సీపీఐ(ఎం)ను గెలిపించండి

ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ మండలంలో మూసీ కాలుష్య మూర్తి కోసం సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహులు గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని అన్నంపట్ల, గూడూరు, జైనపల్లి, మహాదేవపూర్, జిమిలాపేట్, పడమటి సోమవారం, వెంకిర్యాల, మొత్తం రాఘవపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. సందర్భంగా కొండమడుగు నర్సంహ్మ మాట్లాడుతూ.. మండలంలో మూసి కాలుష్యం వల్ల గ్రామాలలో ప్రజలు అంగవైకల్యంతో ఉన్నారని, పశువులు, మేకలు, గొర్రెలు, బర్లు, కాలుష్యం మైన గడ్డి తినడంతో అనేక మూగజీవాలు చనిపోవడం అంతేకాక వాటి సూడి నిలవకపోవడం జరుగుతుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఉన్న కాలుష్యంపై అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవని అన్నారు. అందుకని ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా సమస్యల పైన పనిచేస్తూ పోరాటం చేస్తున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, ముత్యాలు, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, రేసు రామచంద్రారెడ్డి, మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, చింతల సుబ్బారెడ్డి, టంటం వెంకటేష్, సయ్యద్ ఉమార్ పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-తుర్కపల్లి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పనిచేయడమే బి ఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని టీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గంధ మల్ల ఇందిరానగర్ వీరారెడ్డిపల్లి ఎన్జీ బన్ డల్ కోనాపూర్ ఇబ్రహీంపూర్ దత్తాయిపల్లి వేల్పల్లి వెంకటాపూర్ తుర్కపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొట్లాడి ఎన్నో ప్రాణత్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో గత పది సంవత్సరాలుగా ప్రతి కుటుంబానికి అందే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి పిఎస్ చైర్మన్ నరసింహారెడ్డి ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్ కల్లూరు రామచంద్రారెడ్డి హరి శంకర్ గౌడ్ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ సర్పంచులు పోగుల ఆంజనేయులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి పరమేష్ యాదవ్ సత్యనారాయణ రామ్మోహన్ శర్మ నాయకులు వీరంతల గోవిందా చారి రాజయ్య కర్ణాకర్ రెడ్డి చెక్కల మల్లేష్ పాండు పాల్గొన్నారు.



ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం

మొదటిపేజీ తరువాయి...

విద్యుత్ చాలంటూనే రైతులను 10 హెచ్‌పీ మోటార్లను పెట్టుకోరి అంటున్నాడని మరి అతన్ని ఏం చేయాలని మండిపడ్డారు.ధరణి ఎత్తేస్తాం అంటున్న కాంగ్రెస్ వాళ్లు భూ మాత తెస్తాం అంటున్నారని అది భూ మాత కాదని భూమేత అన్నారు.ధరణిని తీసివేస్తే రైతుబంధు ఎలా వస్తుందని..పాత దళారి రాజ్యం వస్తోందని ధ్వజమెత్తారు. అన్నదాతలు హక్కులను కాంగ్రెస్ కాలరాస్తుందన్నారు.నల్లగొండ జిల్లాలో మునుగోడు, దేవరకొండలో ఫ్లోరోసిస్‌తో 1,50,000 మంది ప్రజల ఉసురు పోసుకుంది కాంగ్రెస్ కాదా అన్నారు.దశాబ్దాల తరబడి సూర్యాపేట ప్రజలకు మూసి డ్రైయినేజీ నీరు తాపించిన దౌర్భాగ్యపు పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు.రైతు బంధు దుబారా అంటున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలని హితవు పలికారు..సూర్యాపేట పట్టణానికి హైదరాబాద్ మోరిల నీళ్లు తాగునీరుగా ఇచ్చారని దశాబ్దాల తరబడి మీకు అవే మూసీ మురికి నీళ్లు ఇచ్చారన్నారు.నా కంటే దొడ్డుగా, ఎత్తుగా ఉన్నోళ్లు చాలా మంది ఉన్నారని, వారు కనీసం ఆలోచించలేదని..మంచినీళ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇవాళ బ్రహ్మాండంగా పాలేరు నుంచి పాలలాంటి నీళ్లు వస్తున్నాయన్నారు. నాగార్జునసాగర్ కింద టేయిల్‌పాండ్ నుంచి మంచినీళ్లు వస్తున్నాయని చెప్పారు.నిన్న రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాము గెలిచిన తెల్లారి బిడ్డా.. మిమ్మల్ని రోడ్డు మీద పండవెట్టి తొక్కుతామని మాట్లాడుతున్నాడని,

డబ్బు మదం ఉన్నోళ్లు వీళ్లేనా..నల్లగొండ శాసకులు అన్నారు. ఇది ఎర్రజెండాలు ఎగిరిన గడ్డ.. కమ్యూనిస్టు ఉద్యమాలు నడిపిన గడ్డ భీంరెడ్డి నర్సింహారెడ్డి లాంటి మహానీయులు పని చేసిన గడ్డ మీద ఈ దుర్మార్గుల ఆగడాలు ఏందన్నారు.వీళ్లు ఎంతవరకు చేస్తరు..? ఎంతకాలం వీళ్ల రాజ్యం సాగుతది..? మీరు ఆలోచన చేయాలన్నారు. బీజేపీకి ఓటేస్తే మోరిల వేసినట్లేనని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.5వేలకు పెంచుతామని,రైతుబంధును రూ.16 వేలచేస్తామన్నారు.గిరిజనబంధు అమలు చేస్తామని తెలిపారు.ఆటో కార్మికులకు ఫిట్‌నెస్ చార్జీలు రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.తలరాతను మార్చే ఓటును జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. రాయేదో... రత్నమేదో గుర్తించాలన్నారు.జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధి నల్లగొండ జిల్లాలో గతంలో ఏ మంత్రి అయినా చేసిండా అని ప్రశ్నించారు.రూ.30 వేల కోట్లతో యాదాద్రి పవర్‌ప్లాంట్ నల్గొండలో నిర్మాణం కావడం జగదీశ్‌రెడ్డి కృషి ఫలితమేన్నారు. సూర్యాపేటలో సద్దలచెరువు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఇంటర్నేషనల్ స్థాయిలో నిర్మించామన్నారు.జగదీశ్‌ను గెలిపిస్తే ఉన్నతస్థానంలో ఉంటాడన్నారు.ఆయన కోరినట్టుగా సూర్యాపేటలో డ్రై పోర్ట్ ,పారిశ్రామిక వాడ,ఐటీ టవర్ రక్షణల నిర్మాణం, టూరిస్ట్ సర్కిల్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.వందకు వంద శాతం తిరిగి బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు.



సూర్యాపేటను కోనసీమగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి

కాళేశ్వరం జలాలతో సూర్యాపేట కోనసీమ లాగా తయారైందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన సాహసి, తెలంగాణ ముద్దుబిడ్డ కేసీఆర్ అని ఆయన కొనియాడారు. దేశంలో సామాన్యుడికి అభివృద్ధి ఫలాలు ఎలా చేరాలో పాలనలో చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు.సూర్యాపేట అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో సహకారం చేశారన్నారు. కరువు నేల అయిన సూర్యాపేటను కాళేశ్వరం జలాలతో సాగు, తాగు నీరు అందించి సమస్యలు లేకుండా చేశారన్నారు. సూర్యాపేటలో యువతకు ఉపాధి కల్పించేందుకు డ్రైపోర్టు, ఇండస్ట్రియల్ పార్క్, ఐటీ హబ్‌ను విస్తారించాలని కేసీఆర్‌ను కోరగా దానికి కూడా ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం హర్షణీయమని ఆయన సీఎంకు కతజ్ఞతలు తెలిపారు.ఈ సభలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,ఎమ్మెల్సీ, జిల్లా ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు,జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు, ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, మధుసూదనాచారి, చెరుకు సుధాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, పూలరవీందర్,శంకరమ్మ,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఒంటెద్దు నర్సింహారెడ్డి, నంద్యాల దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

మొదటిపేజీ తరువాయి...

ఆదేశించారు. ఆ నియోజకవర్గంలో కేటాయించిన పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకొని, సంబంధిత సెక్టార్ అధికారికి సంప్రదించాలని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారుల సూచనల మేరకు నిర్ణీత కౌంటర్ నుండి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని తీసుకోవాలన్నారు. ఎన్నికల సామాగ్రిని తీసుకున్న తర్వాత చెక్ లిస్ట్ ప్రకారం తప్పనిసరిగా చెక్ చేసుకోవాలన్నారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈవీఎం మిషన్ల సీల్ ట్యాగ్స్, వివి పాట్ ల పేపర్లోడు, అడ్రస్ ట్యాగ్స్, మొదలగునవి కచ్చితంగా ఉన్నాయా లేవా అని నిర్ధారించుకోలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రిటర్నింగ్ అధికారి రవి,శిక్షణా నోడల్ అధికారి రాజ్ కుమార్,తహశీల్దార్ శ్రీనివాస్,మాస్టర్ ట్రైనర్ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కే పీకే కళాశాలలో ఓటు హక్కుకు ఫెసిలిటేషన్ సెంటర్

కేపీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన పెసిలి టేషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కర్ణన్ సందర్శించారు. పోలింగ్ విధులు నిర్వహించనున్న పిఓ, ఏపిఓలు, ఓపిఓ.లకు ఫాం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నవంబర్21,22,25 తేదీల్లో శిక్షణా కార్యక్రమం సందర్భంగా ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై ఆరు నియోజక వర్గాలకు ఆరు బాక్సులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విధులు నిర్వహించనున్న పిఓ, ఏపీఓలకు శిక్షణా సందర్భంగా నవంబర్ 21,22 తేదీ లలో ఓపీఓలు నవంబర్ 25న వేరే జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 26,27 తేదీలలో నల్గొండ పట్టణం కెపికె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు వినియోగించు కోవాలని అన్నారు.

ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించండి

మొదటిపేజీ తరువాయి...

జెండాకు వేసే ప్రతి ఓటూ పాలకుల గుండెల్లో పేలే తూటా లాంటిదని ప్రజల సమస్యలపై పోరాడేందుకు మరింత శక్తిని పెంచేందుకు దోహదపడుతుందన్నారు. తమ వ్యాపారాలు కాంట్రాక్టుల కోసమే ఆలోచిస్తూ ప్రజల ప్రయోజనాలు గురించి ఆలోచించని ఏ పార్టీకి ఓటు వేసినా వృథానే అవుతుందన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యతగా ప్రకటించిన సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పరిపాలనలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆ పార్టీలను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, లకపాక రాజు, చిలుముల రామస్వామి మురారి మోహన్,కక్కిరేణి రామస్వామి జాల రమేష్,పందుల లింగయ్య దండేంపెల్లి శ్రీనివాస్,గుడుగుంట్ల రామక్రిష్ణ, ఉట్కూరు శ్రీను,గోలి స్వామి, ముస్కు రవీందర్ పాల్గొన్నారు.



వేములను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఓటర్లను కలుస్తూ మంగళవారం ప్రచారం చేపట్టారు. చిరు వ్యాపారస్తులను ఓటు వేయాలని అభ్యర్థిస్తూ వారి పనుల్లో భాగం పంచుకుంటున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ.. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఓ టిఫిన్ సెంటర్‌లో దోస వేశారు. శేపూరి యాదయ్య, ఎద్దులపురి కృష్ణ, రెముడాల మధు, జిట్ట చంద్రకాంత్, ముప్ప ముత్తిరెడ్డి, మన్నెం సైదులు, సాగర్ల గోవర్ధన్, దామనూరి సైదులు, చొల్లేటి శ్రీకాంత్ వీరయ్య, రమేష్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

క్లైమాక్స్‌కు... రాజకీయ వివాదాలు

మొదటిపేజీ తరువాయి...

మధ్య హోరాహోరీగా కొనుగోలు అమ్మకాలు జరుగుతున్న ఆరోపణలు దృష్ట్యా నియోజకవర్గం సమస్యాత్మకంగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. తన స్థానాన్ని హ్యాట్రిక్ ద్వారా గెలుచుకోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి భావిస్తున్నారు సుమారు 45 ఏళ్లుగా ఓడిపోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న ఊపుతో గెలవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు పార్టీల వారు అంగబలం, అర్థబలం ప్రదర్శిస్తూ రాజకీయ చదరంగంలో పావులు కదుపుతున్నారు. భువనగిరి పట్టణం హనుమాన్ వాడలో తుమ్మల వినోద్ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. తర్వాత తిరిగి బీఆర్ఎస్ లో చేరారు. దీంతో వివాదం జరిగి ఒకరిపై ఒక పార్టీ వాళ్లు దాడి చేసుకొని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. భువనగిరి నియోజకవర్గంలోని సమస్యాత్మకమైన గ్రామాలతో పాటు ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో, వార్డుల్లో కొట్లాటలు జరగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు ప్రత్యేక టీమ్‌లతో పర్యవేక్షణ చేస్తున్నారు.

మనకు పనికి వచ్చే నాయకులను ఎన్నుకోండి



- సంతలో ఓట్లు కోనేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు
- మీ కోసం పోరాడుతా... నన్ను గెలిపించండి
- సీపీఐ(ఎం) మిర్యాలగూడ అభ్యర్థి జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భవిష్యత్‌లో మనకు పనికొచ్చే నాయకులను ఎన్నుకోవాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కోరారు.మంగళవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్, గణేష్‌నగర్, రవీంద్రనగర్ కాలనీ, హనుమాన్‌పేట, అశోక్‌నగర్, సంతోష్‌నగర్, కృష్ణకాలనీ, శాంతినగర్, సీతారాంపురం, చాకలిబజార్ ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేశారు. ఆయా ప్రాంతాలలో మహిళలు పూలమాలతో హారతులు పట్టి స్వాగతం పలికారు.డప్పు వాయిద్యాలు నడుమ అన్ని ప్రాంతాలలో పెద్దఎత్తున జనాలతో ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకునేందుకు మంచి అవకాశం వచ్చిందన్నారు.తాను నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్నానన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తున్నానని, ఏనాడూ స్వార్థం కోసం ఆలోచించలేదని చెప్పారు.పదేండ్లకాలం పాటు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే భాస్కరరావు రియల్ ఎస్టేట్ పేరిట కోట్ల రూపాయలు సంపాదించారని, ,ఏనాడూ నియోజవర్గ అభివృద్ధికి పాటుపడలేదన్నారు.తన హయాంలో చేసిన అభివృద్ధిని అతను చేసినట్టుగా చెప్పుకుంటున్నాడని విమర్శించారు.కాంగ్రెస్ అభ్యర్థి సేవ ముసుగులో శవ రాజకీయాలు చేస్తున్నారని, తాను చేసిన సేవకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నాడని విమర్శించారు. సీపీఐ(ఎం) మద్దతుతో రవీంద్రనగర్‌లో కౌన్సిలర్‌గా గెలిపిస్తే ఆ వార్డు అభివృద్ధి పట్ల పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.వార్డు అభివృద్ధిని చేయలేని వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే ఏం చేస్తాడని ప్రశ్నించారు.వాళ్లు గెలిస్తే అసెంబ్లీలో చివరి బెంచిలో కూర్చుంటారని అదే తనను గెలిపిస్తే ముందు బెంచీలో కూర్చొని ప్రజాసమస్యలపై ప్రభుత్వపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు.డబ్బు, మద్యం ప్రలోభాలకు గురికాకుండా ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, దేశీరాంనాయక్, మల్సూర్, నిరంజన్, జగన్‌నాయక్, పాషా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారంలోకి వస్తే 6గ్యారెంటీలు అమలు

- కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6గ్యారెంటీల హామీలను అమలు చేయనుటన్నట్లు కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్బినగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను నెరవేరుస్తుందన్నారు. మహిళలకు రైతులకు ప్రధాన పీఠ వేస్తున్నారు. పగలు ఆశీర్వదించి కాంగ్రెస్ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ మున్సిపల్ మాజీ చైర్మన్ దొనకొండ వనిత పాల్గొన్నారు. అలాగే భువనగిరి పట్టణంలోని లందగుట్ట సమస్యలు పరిష్కరిస్తారని కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె వార్డులలో పర్యటిస్తూ మహిళలను కలుసుకున్నారు వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యల పరిష్కారమయి భువనగిరి అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేగూర్ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతే అభివృద్ధి జరిగింది

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, సబండవర్గాలు సంతోషంగా ఉన్నాయని_ బీఆర్ఎస్ తుంగతురిఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదర్ కిశోర్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని అన్నారం,సంగెం,గుడితండా గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో ఆయన ప్రసంగించారు.దేశంలో ఎక్కడా అమలుకానీ సంక్షేమపథకాలు మనరాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలిచిందని తెలిపారు.కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో లేరని.60 ఏండ్లుగా నమ్మి మోసపోయారన్నారు.2014 ముందు నియోజకవర్గంలో ఆసరా పెన్షన్ లబ్దిదారులు 10,000 మాత్రమేనని నేడు 50,000 మంది లబ్దిదారులు ఉన్నారని తెలిపారు.కేసీఆర్ పాలనలో పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరో మారు ముఖ్యమంత్రి కేసీఆర్ కావాల్సిందేనని ,తుంగతుర్తిలో గులాబీ జెండా ఎగరాల్సిందేననానరు.అన్నారం గ్రామ ప్రజల స్వాగతోత్సవ ర్యాలీని చూస్తుంటే, విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నంత సంతోషంగా ఉందన్నారు.ఇంత పెద్దఎత్తున స్వాగతం పలికిన ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్‌రావు, రాష్ట్ర నాయకులు యుగంధర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, దొంగరి శ్రీనివాస్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, అన్నారం గ్రామ అధ్యక్షులు అండెం వెంకట్‌రెడ్డి,ఏటేర్గు శ్రీనివాస్‌రెడ్డి, రేగటి శ్రీనివాస్,పోగుల రామకృష్ణారెడ్డి, కుంచాల వీరారెడ్డి,ఎంపీటీసీ వంటల కృష్ణ,మట్టపల్లి వెంకట్,బెడద రాములు,సోమశేఖర్,పోతరాజు,పోగుల శ్రీకాంత్ రెడ్డి, జటంగి సత్యనారాయణ,సైదులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్టు పంపిణీ

నవతెలంగాణ- మిర్యాలగూడ



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం కే ఎల్ఎన్ జూనియర్ కాలేజ్ ఫిజిక్స్, కెమిస్ట్రీ లెక్చరర్లు మహేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి నాసా కిట్టు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా విజ్ఞానదాయకమైన కార్యక్రమాలను శ్రీ చైతన్య పాఠశాల నిర్వహించడం అభినంద నీయమన్నారు. ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మెన్ శ్రీధర్, డీజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, ప్రిన్సిపాల్ కుసుమ, ఆర్ఐ సుజిత, నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, సత్యనారాయణ, వీరయ్య పాల్గొన్నారు.

సమస్యలపై ప్రత్యక్ష పోరాటాలు చేశా

- అసెంబ్లీకి పంపిస్తే బడుగు జీవుల గొంతుకనవుతా
- ప్రచార సభల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్





మహిళా రిజర్వేషన్ల బిల్లు, ఆసరా పెన్షన్లు, సమభావనా సంఘాల రుణాలతో పాటు అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన చరిత్ర తనకుందని, తనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే బడుగు జీవుల సమస్యలను అసెంబ్లీల్లో ప్రస్తావించి పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ అభ్యర్థి మల్లులక్ష్మీ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని అమరవరం గ్రామంలో ప్రారంభమైన ప్రచార కార్యక్రమం శ్రీనివాసాపురం, లింగగిరి, గోపాలపురం, బూరుగడ్డ, కరక్కాయలగూడెం, మర్రిగూడెం గ్రామాలలో జోరుగా సాగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టి.జ్యోతితో కలిసి ఆమె పలు సభల్లో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికల్లో ప్రశ్నించే తత్వం, పోరాడే శక్తి ఉన్న తనను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలపై అనేక భారాలు మోపుతూ తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నాయని తెలిపారు. బీజేపీ ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నాయని పేర్కొన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య, దళితబంధు, దళితులకు మూడు ఎకరాల భూమి, రైతు రుణమాఫీ వంటి హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే తనను అసెంబ్లీకి పంపిస్తే అసెంబ్లీ బయట, లోపలా బడుగుజీవుల గొంతుకనవుతానన్నారు.సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, కోట గోపి, ,చెరుకు ఏకలక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, కొప్పుల రజిత, జె నర్సింహారావు, మేకనబోయిన సైదమ్మ, మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కపల్లి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యం. రాంబాబు, డీవైయఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్, నాయకులు, తంగేళ్ల వెంకటచంద్ర, మడూరి నర్సింహాచారి, పారుపల్లి శ్రీనివాస్‌రావు (శ్రీశ్రీ), పోసనబోయిన గోవిందమ్మ, షేక్ ఖాశీం, ఎల్లంశెట్టి వెంకటరమణ, వీరస్వామి, మీగడ రాములు, చింతకుంట్ల వీరయ్య, సిద్దెల వెంకటయ్య, చందాల భిక్షం, అన్నెపునేని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పారదర్శకంగా జరగాలి

- ఉల్లంఘనపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్‌హాల్‌లో పోస్టల్ బ్యాలెట్ విధివిధానాలపై నియమించిన నాలుగు నియోజక హోం ఓటింగ్ బృందాలతో నిర్వహించిన సమావేశం లో సాధారణ పరిశీలకులు డా. కౌశిగన్, బాలకిషన్ ముండా, ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకలతో కలిసి మాట్లాడారు.కేంద్ర ఎన్నికల సంఘం వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించిందని తెలిపారు.జిల్లాలో సూర్యాపేటకు 5, కోదాడ 10, తుంగతుర్తి 7, హుజూర్‌నగర్ 13 మొత్తం 35 బృందాలను నియమించామని తెలిపారు.ఓటర్లందరికి ముందస్తుగా బీఎల్ఓల ద్వారా అలాగే సెల్‌ఫోన్ ద్వారా తప్పక సమాచారం అందించాలని సూచించారు. ఓటరు ఇంటికి మొదటిసారి వెళ్ళినప్పుడు లేకపోతే మరోసారి వెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో వాస్తవ ఓటింగ్ ఎలా జరుగుతుందో ఓటర్ ఇంటి వద్దకూడా అలాగే చేపట్టాలని సూచించారు. జిల్లాలో 1008 మంది ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కమిటీలో పీఓ,ఏపీఓ,వీడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ఏజెంట్ అలాగే బందోబస్తుకు పోలీసులు ఉంటారని తెలిపారు.కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు డా. కౌశిగన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 80 ఏండ్లు దాటిన వృద్ధులు అలాగే వికలాంగులకు కల్పించిన సదుపాయం తప్పక వినియోగించుకోవాలని కమిటీకి పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు.సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు బాలకిషన్ ముండా మాట్లాడుతూ 12డి ద్వారా అందిన ప్రతి ఓటర్ దరఖాస్తు పరిగణలోకి తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆయా నియోజక వర్గాల తహసీల్దార్లు, కమిటీ బృందాలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగంటి మల్లయ్య చిరస్మరణీయులు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



కామ్రేడ్ ఆమనగంటి మల్లయ్య సేవలు సిపిఎం పార్టీకి మర్చి పోలేనివి అని జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి తెలిపారు.చిన్న కొండూరు గ్రామంలో మంగళవారం నాలుగో వర్ధంతి మహాసభ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరుడు కామ్రేడ్ మల్లయ్య చిన్న కొండూరు గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేశారని పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని అన్నారు.సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గాపలు దఫాలుగా పని చేశారని అన్నారు.ఈ కార్యక్రమానికి చిన్న కొండూరు గ్రామ శాఖ కార్యదర్శి ఆదిమూలనందీశ్వర్ అధ్యక్షత వహించారు. ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, ఎండి పాషా, ఎలుకరాజు యాదగిరి, చెరుకు అడవయ్య, జంగయ్య ,శ్రీరాములు, లింగస్వామి, సురేష్, సుదర్శన్, బుచ్చయ్య, రహీం, ఎండి మధార్, రాజేశ్వరరావు, ఎస్.కె మధార్ పాల్గొన్నారు.

కాబోయే సీఎం రేవంత్ రెడ్డి

మోత్కుపల్లి నరసింహులు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణకు కాబోయే సీఎం రేవంత్ రెడ్డినే అని సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఒక్కొక్క నియోజకవర్గానికి 100 కోట్లు పంపాడని తెలిపారు. బి ఆర్ ఎస్ ఇచ్చిన డబ్బులు తీసుకొని తినండి తాగండి ఓటు మాత్రం కాంగ్రెస్కే వేయాలని మోత్కుపల్లి కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు బూడిద పోసి కట్టారని ఎద్దేవ చేశారు. దళితులకు అన్యాయం చేశాడని పేర్కొన్నారు. నిరుద్యోగులు గ్రూప్ వన్ పరీక్షల వాయిదాలతో అయోమయంలో పడిపోయారని తెలిపారు. విద్యార్థి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు నైతికత ఉంటే కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఓట్లు వేసి ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, పిసిసి కార్యదర్శి ప్రమోద్ కుమార్, పిసిసి సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, డిసిసి అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి, నాయకులు బీస్కుంట సత్యనారాయణ ఎషాల అశోక్, వలిగొండ ఎంపీపీ వెంకటేశం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డబ్బులతో కొనాలని చూశారు

మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తనను డబ్బులతో కొనుగోలు చేయాలని చూశాడని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ విమర్శించారు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తనకు ఐదు లక్షల రూపాయలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మద్దతు కోసం పంపించాడని తెలిపారు. మరో 25 లక్షలు ఇస్తానని తెలిపారని వివరించారు. డబ్బులతో తనను కొనుగోలు ఎవరు చేయలేరని తెలిపారు. నియోజకవర్గంలో అతని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డబ్బులను తీసుకొని నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి డిపాజిట్ చేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు .

ఎంపీపీ రాజీనామా చేయాలని నిరసన

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన భువనగిరి ఎంపిపి నరాల నిర్మలను మంగళవారం భువనగిరి మండల ఎంపిటిసిలు , వివిధ గ్రామాల సర్పంచులు ఆగ్రహించి అడ్డుకుని నిరసన తెలిపి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కన్న తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని విడిచి డబ్బులకు అమ్ముడుపోయారని ఆరోపించారు. భువనగిరి మండల జనరల్ బాడీ మిటింగ్ కు వచ్చిన ఎంపిపిని రాజీనామా చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో గెలుచి, కాంగ్రెస్ పార్టీలోకి ఎలా పోతావని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ఎంపీపీకి మండల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ధర్మ విఠల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-ఆలేరు టౌను

పీడిత ప్రజల కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాడి నేలకొరిగిన ధర్మ విఠల్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మంగళవారం ధర్మ విఠల్ రెడ్డి 32వ వర్ధంతి సభ నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద విట్టల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ కళ్లెపు ఆడ వెయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మామిడాల బిక్షపతి మామిడాల బాల మల్లేష్ ఐఎఫ్టియు నాయకులు పంజాల మురళి, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు నాయకులు మోతిలాల్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజ్ నాయకులు పైసా రాందాస్ ఎర్రబెల్లి ఐలయ్య గుండె బాల్ నర్సయ్య నమిలి జాంగిర్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ నాయకులు మల్గా సాయి ఎం మధు ఎంసాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి మంగళవారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య, మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపోలు లక్ష్మారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కాలే నరసింహులు, మోటే బాల మల్లేశం సీతాల వీరయ్య రావుల బాలరాజ్ , కొండల్ రెడ్డి నర్సింలు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ రోజు అత్యవసర సేవల కింద విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు . ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, నోడల్ అధికారులు సునంద, శేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కేసీఆర్ సర్కారు పక్కా

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి నియోజకవర్గం భువనగిరి మండల ముస్త్యాలపల్లి, రాంచంద్రపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలలో మంగళవారం రోజు భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు ఏదైనా ఉందా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి కావాలన్నా , రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలన్న కారు సారు సర్కారు కావాలన్నారు. ఈనెల 30వ తేదీన జరగబో అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని , ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కెసిఆర్ నాయకత్వంలో మరికొన్ని నూతన పథకాలు ప్రవేశపెటే దిశగా అడుగులు వేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ బలూరి మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ఓం ప్రకాష్ గౌడ్ చిలువేరు మధు, మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, జడ్పిటిసి, ఎంపిటిసిలు, పట్టణ, మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ యువజన విభాగ నాయకులు, పట్టణ, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారు

కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారం సందర్భంగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ బ్రహ్మరథం పడుతున్నారని గ్రామ గ్రామాన కాంగ్రెస్‌లో చేరికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ వలిగొండ ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే యూత్ కాంగ్రెస్ ప్రజల తరఫున నిరసన తెలుపుతూ ఓటమి భయంతో ఓపిక లేని మాటలు దూషణలు చేస్తూ మాట్లాడారని విమర్శించారు. తెలంగాణలో బిఆర్ఎస్ను గద్దెదించడం ఖాయమని 75 సీట్లు గెలుస్తామన్నారు. కేటీఆర్ స్థానిక ఎమ్మెల్యే మాటలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ ను 25 లక్షల ఇస్తానని ఆశ చూపి పార్టీలో చేర్చుకోవడానికి పైల శేఖర్ రెడ్డి డబ్బు రాజకీయం చేశాడని ఆరోపించారు నియోజకవర్గంలోని పోచంపల్లి బీబీనగర్ భువనగిరి వలిగొండలలో బిఆర్ఎస్ పార్టీ అయిందని తెలిపారు. భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిపారు

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని రేణికుంట, పిట్టల గూడెం గ్రామాలలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాల సుమలత, ఎంపీటీసీ మౌనిక నగేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నగేష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుడిగే నరసయ్య, కోరే మల్లయ్య, బూర్గు నర్సిరెడ్డి ,బొద్దుల స్వామి, నాగపురి భాస్కర్, కొక్కొండ సిద్ధులు, రంగ ఆంజనేయులు, నాగపురి సదానందం, పోసుగొండ దశరథ, వెంకటేష్ దయ్యాల ఆంజనేయులు, దయ్యాల వెంకటేష్ ,నక్క మల్లయ్య, పాల పాండరి, రంగలకిష్టయ్య, మాచర్ల మాతయ్య, బుడిగే సాయి పాల్గొన్నారు.

అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలి: లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

రానున్న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుఱ్ఱం లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రెడ్లరేపాకలో, గోపరాజు పల్లి,అప్పారెడ్డి పల్లె, గొల్నేపల్లి లో స్థానిక నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, ఎంపీటీసీ నోముల మల్లేశం, పాశం సత్తి రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, బోళ్ళ శ్రీనివాస్, దేశబోయిన బాల స్వామీ, పోలేపాక జానకీరాములు, పల్లెర్ల సుధాకర్ ,మస్కు నర్సింహా, కందుల శ్రీను, జంగం శంకర్, గాడిపెల్లి యాదయ్య దేశబోయిన నర్సింహా పాల్గొన్నారు.

కూసుకుంట్లను గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడు టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని పెద్ద కొండూరులో మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి కేసీఆర్ దూత మునుగోడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు.బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ యాదవ్,కూసుకుంట్ల పృథ్వీరాజ్ రెడ్డి, సయ్యద్ మాధార్,సంజీవ,పరశురాం,కూసుకుంట్ల యాదిరెడ్డి,కొమురెల్లి సత్తిరెడ్డి,పాక మల్లయ్య, శ్రీశైలం సంజీవ బాబు,గూడూరు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేముల పుష్ప

నవతెలంగాణ రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పున్న కిష్టయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప కిష్టయ్య కు నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వెల్లంకి గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు అయిటిపాముల పెద్దలు, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్న నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.1.50లక్షల విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని మాచారం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతరామచంద్ర ఆలయ నిర్మాణానికి అనిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అనిరెడ్డి వెంకటరెడ్డి రూ.లక్ష నలభై వేలు విరాళంగా గతంలో అందజేయగా, ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని దీక్ష బూనిన స్వాముల భిక్ష ఏర్పాటు నిమిత్తము మరో రూ.10వేలు విరాళంగా ఆలయ నిర్మాణకర్త బొల్లక బోబ్బయ్యకు అందచేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్దంగా ఉన్న ఆలయానికి గ్రామస్థులు అందరూ ముందుకు వచ్చి విరాళాలు అందచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందుల రమేష్, చిత్రం శ్రీనివాస్, చిత్రం శోభన్, బొల్లక దేవయ్య, వీరబోయిన సోమన్న, పేరం మధు, బొల్లక సౌడయ్య, బొల్లక సోమయ్య, దీక్షబూనిన స్వాములు, ఆలయ భక్తులు పాల్గొన్నారు.

లైబ్రరీ ఓరియంటేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ సెన్స్ డిపార్మెంట్ ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు లైబ్రరీ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ యం నాగు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో సమయాన్ని వృధా చేసుకోకుండా కళాశాలలో ఉన్న గ్రంధాలయానికి వెళ్లి పఠనాశక్తిని పెంపొందించుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. కళాశాల గ్రంధాలయ అధ్యాపకులు మాతంగి యాకోబు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కళాశాల లైబ్రరీలో అందరూ మేధావుల కవుల, రాజనీతివేత్తల అద్భుతమైన గ్రంథాలు అందుబాటులో ఉన్నాయ వాటిని సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్ రామారావు, అధ్యాపకులు వి వెంకటేశ్వర రెడ్డి, నిర్మల, ఎస్ ఎం రఫీ, జి ఎల్ ఎన్ రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ఓటుకు నోటు తీసుకోకుండా నీతి, నిజాయితీ గల పార్టీలకు ఓటు వేయాలని ఫాస్టర్స్ ఫెలోషిప్ మండలనూతన అధ్యక్షుడు సల్వాది సూర్య ప్రకాష్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన ఫాస్టర్స్ ఫెలో షిప్ నూతన కమిటీ ఎన్నిక అనంతరం అధ్యక్షుడుగా ఎన్నికైన సూర్య ప్రకాష్ మాట్లాడారు. ఉపాధ్యక్షునిగా బాలస్వామి,ప్రధాన కార్యదర్శిగా పెర్కాదాసు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా కోట శ్యామ్‌ప్రసాద్, కోశాధికారిగా పుల్లురి సాల్మన్, సహాయ కార్యదర్శిగా కోట మోహన్, సభల కన్వీనర్‌గా కోట సామ్యేల్, ఎగ్జిక్యుటీవ్ సభ్యులుగా ప్రవీణ్, దానియేల్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ అలెగ్జాండర్, రవీంద్ర, పౌల్, పూర్ణ, శశికాంత్, మీసాల ప్రభుదాసు, గోవర్దన్, డేవిడ్,వజ్ర పాల్గొన్నారు.

ఓ నిరుద్యోగి మేలుకో... రాష్ట్రాన్ని కాపాడుకో

నవతెలంగాణ-తిరుమలగిరి

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలువులు లేక రాక చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగానే ఉండిపోయారని ఓ నిరుద్యోగి మేలుకో రాష్ట్రాన్ని కాపాడుకో అంటూ ప్రయివేట్ లెక్చరర్స్‌ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గాదరబోయిన లింగయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో ప్రారంభమైన మలిదశ తెలంగాణ ఉద్యమంలో అన్ని యూనివర్సిటీల నుండి లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఓ 30 లక్షల నిరుద్యోగులార తుంగతుర్తిలో జరిగే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు.చేతి గుర్తుకు ఓటేసి మందులసామేల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన ముశం సావిత్రమ్మ అనారోగ్యంతో మరణించారు. మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి, పన్నాల సైదిరెడ్డి పరామ ర్శించారు.50కేజీల బియ్యం, రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ మడ్డి ఉప్పలి, వార్డుసభ్యుడు చౌగాని యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు గుండు లింగయ్య,చౌగాని లింగయ్య, చూడి రాఘవరెడ్డి,చౌగాని వెంకటేశ్వర్లు, పల్స శ్రీహరి, వాడపల్లివెంకన్నరంగారెడ్డి,మల్లారెడ్డిరమేశ్,వెంకన్న సైదులు,పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలానికి చెందిన 30 మంది కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఆమె గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో కాంగ్రెస్ మండల మండల ప్రధాన కార్యదర్శి గాదెపాక వేలాద్రి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాకసైదులు, తిరుమలగిరి గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెటి వెంకటయ్య, గాదెపాక వెంకటయ్య, గాదెపాక రవి, వంగూరు శివ, గాదెపాక రమేశ్, గాదెపాక పెద్దసైదులు, గాదెపాక చిన్నసైదులు, గడ్డం గణపతి, జోజి, పెరుమాండ్ల వెంకటయ్య గాదెపాక శ్రవణ్‌కుమార్, మనోజ్, పల్లేటి మహేష్, ఇరిగి కర్నాకర్, తదితరులు ఉన్నారు.



చిట్యాల బస్టాండ్‌లో యువజన కాంగ్రెస్ నేతల ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల బస్టాండ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్టా భిక్షం, జిట్ట చిన్న స్వామి మంగళవారం ప్రచారం నిర్వహించారు.డిగ్రీ విద్యార్థులను, యువతి యువకులను కలిసి వారు కాంగ్రెస్‌కు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ యువతీ యువకులకు, నిరుద్యోగులకు ఉద్యోగాలకు అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే యువవికాసం పథకం ద్వారా తెలంగాణ విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు హామీ ఇచ్చిందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేసిన మున్సిపల్ చైర్మెన్

నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9,10వ వార్డు ముత్యాలమ్మగూడెంలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తుందని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి



చిన్నవెంకట్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్ , జిట్టాచంద్రకాంత్,ఎస్.కె ఇబ్రహీం, బొబ్బలరాంరెడ్డి, ఏళ్ల మల్లేష్,కొసనపు అశోక్, సాగర్ల గోవర్ధన్, మన్యం సైదులు, కొసనం మహేష్, పాలశివ, కుక్కల దిలీప్‌టిల్లు, ఎస్‌కె.జావిద్, సీపీఐ నాయకులు ఎస్‌కె.షరీఫ్,సల్లరాజు పాల్గొన్నారు.

వికలాంగులు ఓటుహక్కునువినియోగించుకునేలా చూడాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

వికలాంగులు, వయవృద్ధులు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకునేలా వారికి తగిన సహకారం అందించాలని జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా స్వీప్ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అంగన్‌వాడీసిబ్బందికి సూచించారు.ఎన్నికల అవగాహనా కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో అవగాహన కల్పించారు.ప్రతి గ్రామంలో పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో ప్రలోభాలకు లోనుకావొద్దని, నిజాయితీగా తమ ఓటు వినియోగించుకునేలా యువతను చైతన్యపరచాలని సూచించారు.అనంతరం కేంద్ర మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగులకు సంబంధించిన సాక్ష్యం యాప్ పై దివ్యాంగులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐసిడిఎస్ పీడీ కృష్ణవేణి మాట్లాడుతూ అంధులైన ఓటరుకు బ్రెయిలీ లిపి ద్వారా ఎలా ఓటు వేయాలనే అంశంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ విజేత ఎన్‌జీకాలేజీ నల్లగొండ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూ వేదికగా మంగళవారం జరిగిన అంతర్ కళాశాల ఫుట్‌బాల్ పోటీలలో నాగార్జున ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది.గెలుపొందిన జట్టుకు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి బహుమతి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు త్వరలో జరగనున్న అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.తదుపరి అంతర విశ్వవిద్యాలయాల వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు విశ్వవిద్యాలయం నుండి ప్రాతినిధ్యం వహించబోయే టీంను ఎంపిక చేశారు.వెయిట్‌లిఫ్టింగ్‌లో వివిధ కేటగిరిలో ప్రాతినిధ్యం వహించబోయే విద్యార్థులను స్పోర్ట్స్ సెక్రెటరి ఉపేందర్‌రెడ్డి అభినందించారు. వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఐయూటీకి ఎంపికైన చరిత్ర విభాగం మొదటి సంవత్సరం విద్యార్థులు కావాలి సింహాద్రి, పొలిశెట్టి ప్రశాంతులను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ అభినందించారు.ఈకార్యక్రమంలో డా దోమల రమేష్, డా శ్రీనివాసరెడ్డి, డా రమావత్ మురళి ఇతర కళాశాలలో పీడీలు, రామకృష్ణ, శ్రీనివాస్, షరీఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.



గాదరి గెలుపు..నియోజకవర్గ అభివృద్ధికి మలుపు

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, సీఎం కేసీఆర్ చల్లని చూపుతో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధిపనులు చేసి చూపించారని, ఆయన గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని మాజీ ఎంపీపీ, ప్రస్తుత మార్కెట్‌చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందన్నారు.కిశోర్‌కుమార్ నేతృత్వంలో పదేండ్లలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలతో లక్ష ఎకరాల్లో పంటలు పండించుకుంటూ నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషంగా ఉండే విధంగా చేశారన్నారు.బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యమన్నారు.కారుగుర్తుకు ఓటేసి మరోసారి గాదరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



కూసుకుంట్ల గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి

- కూసుకుంట్ల అరుణ ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ నాయకత్వాన అది కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమని బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ ప్రభాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని అన్నారు.కేసిఆర్ నాయకత్వంలో 2014లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన ఆరు నెలల్లోనే 570 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. లక్ష్మణాపురం,శివన్న గూడ రిజర్వాయర్ పనులు పూర్తయి మునుగోడు ప్రాంతం సస్యశ్యామలం కావాలన్నా ప్రస్తుతం అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలన్న కూసుకుంట్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్,రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ,సర్పంచ్ నల్ల యాదయ్య, గ్రామ శాఖ రాపోలు యాదగిరి,పగడాల రఘు, యాదయ్య,తదితరులు, పాల్గొన్నారు.



మునుగోడులో కూసుకుంట్ల గెలవడం ఖాయం

నవతెలంగాణ-మర్రిగూడ

నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని మాజీఎంపీపీ అనంతరాజుగౌడ్ అన్నారు.మంగళవారం మండలంలోని సరంపేట గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు.కేసీఆర్‌ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.లక్ష్మణాపురం,శివన్నగూడ రిజర్వాయర్ పనులు పూర్తై మునుగోడు ప్రాంతమంతా సస్యశ్యామలం కావాలంటే కూసుకుంట్లను గెలిపించుకోవాలని ఓటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ వర్కాల వెంకటేష్,ఎడ్ల మల్లేష్‌యాదవ్,సంగెపు గిరినేత,మాజీ సర్పంచ్ నక్కలక్ష్మయ్య,రావులశ్రీనివాస్,బచ్చనగోని నర్సింహ, నక్క సిరియాల,కిషోర్,ఎడ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్‌లో పాల్గొనాలని సైకిల్ ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి

పోలింగ్ రోజున యువత పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైన ఎన్నికలలో యువత భాగస్వామ్యం కావాలంటూ భువనగిరి మున్సిపల్ చైర్మన్, స్వీప్ ప్రచార కార్యక్రమాల నోడల్ అధికారి బి.నాగిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సాధారణ ఎన్నికల సందర్భంగా స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఓటరు అవగాహన, చైతన్యంపై విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన ఎన్నికల ప్రక్రియలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని సూచించారు. ఏవేని అవకతవకలు జరిగిన సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఎన్నికల ఫిర్యాదులకు 1950 నెంబరుకు కూడా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ పాపిరెడ్డి, వివిధ డిగ్రీ కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎస్సై వెంకట శ్రీను తెలిపారు. మంగళవారం మండలంలోని టంగుటూరు, శారాజీపేట గ్రామాల్లో ఓటరు అవగాహన, చైతన్యం కోసం కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏలాంటి భయ భ్రాంతులకు గురి కాకుండా తమ యొక్క ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



అనునిత్యం ప్రజా రక్షణకై నిరంతరాయంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మొగలయ్య మాట్లాడుతూ తమ పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణలో భాగంగా సిపి ఆదేశాల మేరకు చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ కాటంరాజు,డాక్టర్ నరేష్ వైద్య బృందంతో వైద్య శిబిరం నిర్వహించి పోలీస్ సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్ సబ్ ఇన్స్పెక్టర్లు కే.యాదగిరి,ధనుంజయ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మనోహర్,సత్యనారాయణ నర్సింగ్ ఆఫీసర్ ఎండి ఖలీల్, శ్రీనివాస పాల్గొన్నారు.

సునీత గెలుపునకు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీ పలు వార్డుల్లో బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి గొంగిడియ సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ, వార్డు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం. కృష్ణ, వార్డు కౌన్సిలర్ జుకంటి శ్రీకాంత్,వార్డు అధ్యక్షులు, కె. మల్లేశం, బండ్రు లక్ష్మణ్, జింకల రామకృష్ణ, మహిళా నాయకురాలు సీసా మహేశ్వరి, మోరిగాడి సుజాత, నీల పెళ్లి కవిత, సువర్ణ, నరసింహులు, దయ్యాల. సంపత్, జుకంటి ఉప్పలయ్య, తునికి. గణేష్, మడిశెట్టి హేమేందర్, జుకంటి పెద్ద ఉప్పలయ్య, జింకల భరత్, చంద్రశేఖర్, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలంటూ మంగళవారం పురపాలక కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి కుంభ అనిల్ కుమార్ రెడ్డికి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు భారతలవ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ యువత అధ్యక్షులు సీత సుధాకర్ ప్రధాన కార్యదర్శి జై సూర్య కౌన్సిలర్లు భోగఖానుమతి విష్ణు మోటి రజిత రాజు కర్నాటిసుధారాణి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి గ్యాస్, స్టవ్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని క్రాంతి నగర్ లో నివసిస్తున్న చిట్యాల లలిత నిరుపేద కుటుంబానికి , బిరుకురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్, ప్రదీప్ బీర్యూరి, కౌన్సిలర్, సంగు భూపతి, సామల వినీత్, కొమ్ము శ్రావణ్ కుమార్, చింతకింది వినయ్, గోపగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సొంతంగా మద్దతు ప్రకటన సరికాదు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మున్నూరు కాపు కార్యవర్గానికి సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోరెడ్డి శ్రీనివాస్, సంఘ నాయకులు పంతం కృష్ణ, మరికొందరు స్వంతంగా ప్రకటన చేయడం సరికాదని, కార్యవర్గ సభ్యులు ఖండిస్తున్నామని ఆలేరు మున్నూరు కాపు సగం ప్రధాన కార్యదర్శి ఎలగల అంజయ్య అన్నారు. మంగళవారం ఆ సంఘం సభ్యుల సమావేశం కార్యాలయ భవనంలో నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారు ఎలగల. స్వామి, ఉపాధ్యక్షులు తోట బాలరాజు, యాదగిరి, రమేష్, కోశాధికారి రాములు, మల్లయ్య, శ్రీనివాస్, రాంబాబు, నారాయణ, వెంకటేష్, జగన్మోహన్ పాల్గొన్నారు.

'మా సమస్యలను మేనిఫెస్టోలో చేర్చిన సీపీఐ(ఎం)నే గెలిపిస్తాం'



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు 39 అంశాల డిక్లరేషన్ను తన మ్యానుఫెస్టోలో చేర్చిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కొండమడుగు నరసింహ గెలుపును కాంక్షిస్తూ భువనగిరి మండలంలోని నందనం, నాగిరెడ్డిపల్లి, బొల్లెపల్లి, రెడ్డి నాయక్ తండ బీబీనగర్ మండలంలోని జంపెల్లి గోకుల్ తండా గుర్రాల దండి గట్టు గూడెం తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన వికలాంగుల సోదరులను కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా నాయకురాలు కొండాపురం మనోహర, రత్నం యాదగిరి, స్వామి, మల్లయ్య, అనసూయ, లింగం నాయక్, రవి లు పాల్గొన్నారు.

హౌస్ ఓటింగ్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలలో హౌస్ ఓటింగ్ మంగళవారం నుండి ప్రారంభమైందని, 22, 23 తేదీలలో నిర్వహించబడుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జీ.వీరారెడ్డి విలేకరులకు తెలిపారు. 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, అంగవైకల్యం కలిగిన వారికి,ఇంటి వద్దనుండి ఓటు వేస్తామని దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం కల్పించబడిందన్నారు. నియోజకవర్గంలో హౌస్ ఓటింగ్ కోసం 80 సంవత్సరాలు దాటిన 159, మంది దివ్యాంగులు 152 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఓటింగ్ నిర్వహణకు నాలుగు బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. ఓటింగ్ కొరకు ఎన్నికల సంఘం పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్. ఉ మారాణి, ఎన్నికల నిర్వాహకులు పాల్గొన్నారు.



ఒక్కరోజు గణిత సెమినార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భారత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఈ నెల 22వ తేదీన గణిత దినోత్సవంలో భాగంగా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ హైదరాబాదు వారు ఒక రోజు గణిత సెమినార్ భువనగిరి డిఈవో నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్ కు ఆసక్తి కలిగిన గణిత, ఇతర ఉపాధ్యాయులు , విద్య రంగంలో ఉన్న ప్రముఖులు ఈ కింద ఇచ్చిన అంశాలలో వారి పరిశోధన పత్రాలను డిసెంబర్ 10 లోగా పంపి పాల్గొనవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి తెలిపారు. ఈ గణిత సమావేశం డిసెంబరు 22, న ఎస్ సి ఈఆర్‌టి హైదరాబాదులో నిర్వహించబడుతుందనారు. కావున జిల్లాలోని సమస్త యాజమాన్యాల పాఠశాలలో ఆసక్తి గల గణితం, ఇతర ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసి సెమినార్‌లో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ నంబరు 9000989726 ను సంప్రదించాలని తెలిపారు.

లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22వ తేది బుధవారం నుండి ప్రారంభమై 27 వ తేది సోమవారం అంగరంగ వైభంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, స్వామి వారి కల్యాణ మహోత్సవం 25 వ తేది శనివారం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నామని, స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కరుణ కటాక్షాలకు పాత్రులు కావాలని భక్తులను ఆయన కోరారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మునుగోడు

పేద ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థులను గెలిపిస్తే పేద ప్రజల కోసం ప్రశ్నించే గొంతుగా పని చేసే సీపీఐ(ఎం) మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మిర్యాల భరత్ కోరారు. మంగళవారం మండలంలోని మునుగోడు కల్వకుంట్ల, కొంపెల్లి, పలివెల, కొరటికల్ కల్వలపల్లి గ్రామాలలో నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో ధనికులకు పేదలకు జరుగుతున్న ఈ ఎన్నికల సమరం పేదల వైపే ఉండాలన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి9 ఏండ్లవుతున్నా సంక్షేమపథకాలన్ని ఆ పార్టీ వారికే అందాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు వై శ్రీనివాస్, సాగర్ల లింగస్వామి,వడ్లమూడి హనుమయ్య, యాట యాదయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు

నవతెలంగాణ-నాంపల్లి

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ,వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుతున్నారని రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టీపీగౌరరం గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యురాలు భూతం అంజమ్మ సురేష్ ,4వ వార్డు సభ్యులు జడిగం అశ్విని మహేష్ , 5వ వార్డు ధార లక్ష్మమ్మ సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్ము ఈదయ్య, తుంగపాడు నుండి ఆకనమోని శివ బీఆర్ఎస్‌లోలో చేరారు. వారికి రవీందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ మండల అధ్యక్షులు గుమ్మడుపు నర్సింహా రావు, టీపీగౌరారం మాజీ ఎంపీటీసీ , మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, పోచంరెడ్డి వెంకట్ రెడ్డి, బేగరి కిరణ్, వట్టికోటి నరేష్ ,చిలుకూరి దశరథ ,కొమ్ము సైదులు, ఆంజనేయులు, దేవేందర్, మహేష్, కోటేష్, నరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

జయవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు నందికొండ కాంగ్రెస్ జిల్లా నాయకులు రాంబాబు కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్‌రెడ్డిని ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తుందని, అలాంటి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు.ఆయన వెంట నందికొండ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ ఉన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణం 12వ వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్‌రవీంద్రకుమార్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆయన సతీమణి రమావత్ శ్యామల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు.ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్ సమక్షంలో కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల గ్రామానికి చెందిన 30 మంది బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు.రైతుబంధు ,పెన్షన్లు పెరగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ తస్కిన్ సుల్తానా ఇలియాస్, రమావత్ రమేష్, ఎర్ర కృష్ణజాంబవ్,బొడ్డుపల్లి కృష్ణ ,సత్తార్ పాల్గొన్నారు.



ఆపదలో ఆదుకున్న వాడే నిజమైన స్నేహితుడు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వాడే నిజమైన మిత్రుడని నందికొండ 9వ వార్డు కౌన్సిలర్ ఏర్ల రామకృష్ణ అన్నారు మంగళవారం నాగార్జున సాగర్ హిల్‌కాలనీ కమలా నెహ్రూ హాస్పిటల్ నందు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పైలాన్‌కు చెందిన మంగళ అంజిని నాగార్జున సాగర్ పైలాన్ కాలని గవర్నమెంట్ మోడల్ హైస్కూల్ లో 1992 - 93 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు పరామర్శించారు.వైద్యఖర్చుల కోసం రూ.5 వేలను కౌన్సిలర్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సుజాత, బి .రేనుక, ఓర్సు వెంకటస్వామి, తిరుపతి కోటేశ్వరరావు, మసీదు రాము, ఎస్‌డి. రవూఫ్, అస్మత్ బీన్ పాష, కె.వెంకట్, ఆదాసు విక్రమ్,శేఖర్, ఆర్ .రంగా, మల్లేశ్, శివ, నాని, వెంకి, తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌రావును గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-దామరచర్ల



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావును గెలిపించాలని దామరచర్ల మండలకేంద్రంలో బీఆర్ఎస్‌నాయకులతో కలిసి ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలంలో చేసిన వివిధ అభివృద్ధి పనులు, పలు ప్రజాసంక్షేను పథకాల అమలు గురించి వివారించారు.ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి భాస్కర్‌రావును గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మెన్ కుందూరు వీరకోటిరెడ్డి, బీఆర్ఎస్ మండలప్రధాన కార్యదరి గారగాని వెంకటేశ్వర్‌గౌడ్, ఎంపీటీసీ సోముపైదిరెడ్డి, సీనియర్ నాయకులు పడిగేపాటి పెద్దకోటిరెడ్డి, నాగుల్‌మీరా, వీరబాబు, నాయకులు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, బాలసత్యనారాయణ, గోపి, కొండారపు బ్రదర్స్, రఫీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

91.64 శాతం ఓటర్ స్లిప్పులు పంపిణీ

- కలెక్టర్ అర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను ఇప్పటివరకు ు 91.64 శాతం పంపిణీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో 14,64,080 మంది ఓటర్లు ఉండగా మంగళవారం వరకు 13,41,693 మంది(91.64) శాతం ఓటర్ లకు పంపిణీ చేసినట్లు తెలిపారు.నల్గొండ నియోజక వర్గం లో 2,44,460 ఓటర్ లకు గాను 2,18,805 (89.51), శాతం మందికి,మును గోడ్ నియోజక వర్గంలో 2,52,648 మందికి గాను 2,23,864,(88.61) శాతం మందికి, నకిరేకల్ నియోజకవర్గం లో 2,50,547 మందికి గాను 2,44,584 (97.62) మందికి,మిర్యాలగూడ నియోజకవర్గం లో 2,31,391మందికి గాను 2,18,425మందికి(94.40),నాగార్జున సాగర్ నియోజకవర్గం లో 2,33,412 మందికి గాను 2,15,944 మందికి(92.52) దేవరకొండ నియోజకవర్గం లో 2,51,622 మందికి గాను 2,20,071 మంది ఓటర్లకు (87.46%) పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ అందని ఓటర్ లు తమ పరిధి లోని బిఎల్‌ఓ లను సంప్రదించాలని,పోలింగ్ కేంద్రం లొకేషన్‌ను electoralsearch.eci.gov.in వెబ్ సైట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అతివేగంగా ఆటో వచ్చి బైక్‌ను ఢీకొనడంతో బైక్ పై ఉన్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గేట్ సమీపంలో చోటు చేసుకుంది ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం చింత చెట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని జెత్య తండా గ్రామానికి చెందిన మూడవత్ రవి(34) సోమవారం సొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై హైదరాబాద్కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో గల చెన్నారం గేట్ సమీప వద్దకు రాగానే వెనుక నుండి అతివేగంగా వచ్చినటువంటి ఆటో బైక్ ను బలంగా ఢీకొనడంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చండూరు



కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండిమీద ఎల్లయ్య అన్నారు. చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.యోజక వర్గంలో జరిగిన అభివృద్ధి గురించి, వివరిస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నారపాక శంకర్, గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి,బూత్ కన్వీనర్లు కొంపెల్లి శంకర్, ఈరగట్ల నరసింహ, బొడ్డుపల్లి రాములు, నారపాక ఆంజనేయులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌ను గద్దె దింపడమే మా లక్ష్యం'

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన నాటినుండి ఈపదేండ్లకాలంలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించకుండా.. పేపర్ లీకేజీలకు పాల్పడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే తమ అంతిమ లక్ష్యమని ఓయూ నిరుద్యోగ జేఏసీ నాయకులు పేర్కొన్నారు.నిరుద్యోగుల చైతన్య యాత్ర నవంబర్ 15 న గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి ప్రారంభమైన నిరుద్యోగుల చైతన్య యాత్ర మంగళవారం జిల్లా కేంద్రానికి వచ్చింది. జిల్లా కేంద్రంలోనిలైబ్రరీ సెంటర్ నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీగా వచ్చిన చైతన్య యాత్ర ను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. గ్రూప్ వన్ పరీక్షకు సంబంధించి పేపర్ లీకేజీలు జరిగిన బీఆర్ఎస్ నాయకులు స్పందించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మెన్‌పాల్వాయి రవి, అధ్యక్షులు ఎర్రమాద శ్రీనివాసులు, నిరుద్యోగులు ఇంద్ర నాయక్,మహేష్,చంద్రశేఖర్, జనార్దన్, వేణురావు, మధు, యుగంధర్, సలీం, కొండా శివ, కిరణ్‌కుమార్, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి గౌరవపురస్కారాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పీవీఆర్ చేతన స్కూల్‌లో నార్కట్ పల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి గౌరవ పురస్కారాలను పుచ్చకాయల వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.స్థానిక సర్పంచ్ శ్రీమతి దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గ్రామాన్ని సుందరంగా ఉంచగలుగుతున్నామని తెలిపారు.ఇదే సమన్వయం ఉంటే అంతటా విజయమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీవీఆర్ చేతన హైస్కూల్ డైరెక్టర్ పుచ్చకాయల సునీత, జాస్మిన్ శ్రీనివాసులు ,రాఘవేంద్ర, రఘుపతిరెడ్డి, మనోహర్, లక్ష్మీ,నాగలక్ష్మి, నవ్య, రేవతి, బిందు,మంజుల, వనజ తదితరులు పాల్గొన్నారు.

నందికొండ రూ.150 కోట్లతో అభివృద్ధి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ ఏర్పడిన తర్వాత150 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్‌రెడ్డిఅన్నారు.మంగళవారం తన నివాస గృహంలోఆమె విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్‌ను గత పాలకులు ఎవరూ పట్టించుకోలేదన్నారు.రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ 60ఏండ్ల సాగర్ ప్రజల సొంతింటి కలను 58,59 జీవో ద్వారా ఎవరి ఇల్లు వారికి సొంతం చేయడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో చైర్పర్సన్ ప్రత్యేక సలహాదారుడు శరత్ రెడ్డి,మధు,చంద్రమౌళి,చంద్రయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి హాకీ పోటీలో ఎంపిక

నవతెలంగాణ -చిట్యాల టౌన్



నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియం లో ఈనెల 20న జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీల్లో చిట్యాల పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఓర్సు జనార్ధన్ ఎంపికైనడు .జనార్దన్ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్ కే శ్రీధర్ ప్రిన్సిపల్ యాదగిరి, పిఈటి హుస్సేన్ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.